వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 26, మే 2025 | 16 పేజీలు


# సిసి రోడ్ల సిత్రాలు...





- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగమనే ఆరోపణలు
- కీలు బొమ్మలుగా ఇంజనీరింగ్ అధికారులు..?
- అధికారుల కళ్లకు గంతలు
- సిసి రోడ్ల మధ్యలో కరెంటు స్తంభాలు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యం
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు బొజ్జం
- అధికార పార్టీ నేతల అండతో అక్రమాలంటు ప్రతిపక్షాల నేతల సెటైర్లు



2లో

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త : ఏటూరునాగారం మండల కేంద్రం నందు గల ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైనటువంటి రోడ్ల నిర్మాణ పనులలో సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం కళ్లకు కట్టినట్లు

## సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన రాష్ట్ర గవర్నర్ దంపతులు



16లో




# సిసి రోడ్ల సిత్రాలు...

- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు దుర్వినియోగమనే ఆరోపణలు
- కీలు బొమ్మలుగా ఇంజనీరింగ్ అధికారులు..?
- అధికారుల కళ్లకు గంతలు
- సిసి రోడ్ల మధ్యలో కరెంటు స్తంభాలు
- అధికారుల పర్యవేక్షణ లోపం
- కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యం
- ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు బొజ్జం
- అధికార పార్టీ నేతల అండతో అక్రమాలంటు
- ప్రతిపక్షాల నేతల సెటైర్లు అధికారుల నిరక్ష్యంతో ప్రజా ప్రభుత్వానికి మచ్చ..

**ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త :** ఏటూరునాగారం మండల కేంద్రం నందు గల ఎస్సీ కాలనీలో ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మంజూరైనటువంటి రోడ్ల నిర్మాణ పనులలో సంబంధిత శాఖ అధికారుల నిరక్ష్యం కళ్లకు కట్టినట్లు కనబడుతోంది.కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చినట్టు అడ్డగోలుగా అవసరం లేని చోట గతంలో పోసిన రోడ్ల పైన మళ్లీ రోడ్లు వేస్తూ అధికార యంత్రాంగాన్ని కీలుబొమ్మలా తమ చేతిలో పెట్టుకొని ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను దుర్వినియోగం చేసినట్లు అనేక ఆరోపణలు వినబడుతున్నాయి.సిసి రోడ్ల నిర్మాణ పనులలో కాంట్రాక్టర్ తన ఇష్ట రాజ్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడితే ఆ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినబడుతున్నాయి.

## అధికారుల కళ్లకు గంతలు...

## సిసి రోడ్ల మధ్యలో కరెంటు స్తంభాలు...

సిసి రోడ్ల నిర్మాణం చేపట్టే క్రమంలోకరెంటు స్తంభాలను మధ్యలో ఉంచి రోడ్డు నిర్మించిన క్రమం.. సంబంధిత శాఖ ఏఈ, డిఈ తమ విధుల నిర్వహణ పట్ల ఎంత చిత్తశుద్ధితో ఉన్నారో తెలియజేస్తోంది.రోడ్డు నిర్మాణ క్రమంలోఓ వ్యక్తికి సంబంధించిన మూత్ర విసర్జనశాల, స్నానాల గదిని సైతం అనుకుని రోడ్లు నిర్మిస్తుంటే అధికారులు ఎందుకు మోనంగా ఉన్నట్లని స్థానికులు ప్రశ్నిస్తున్నా రు. అధికారుల కళ్లకు గంతలు కట్టుకోవడం వలన సిసి రోడ్ల మధ్యలో కరెంటు స్తంభాలు ఉన్నా.. కాంట్రాక్టర్ రోడ్డు నిర్మాణాలు చేపట్టారని అధికారు ల తీరును స్థానిక ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు.నిధులను దుర్వినియోగం చేస్తున్న సంబంధిత ప్రదేశానికి రావలసిన శాఖ అధికారులు ఏఈ,డీఈలు మచ్చుకైనా కానరావడం లేదని,దీంతో సంబంధిత కాంట్రాక్టర్ తన ఇష్టానుసా రంగా రోడ్లు వేస్తున్నారని దీనిపై ప్రతిపక్షాల నాయకులు సెటైర్లు వేస్తున్నారు.

## సిసి రోడ్ల నిర్మాణంలో అధికారులు నిరక్ష్యంగా వ్యవహరించారు..దేపాక శ్రీరామ్...



రోడ్లపై రోడ్లు వేయడంతో ప్రస్తుతం నిర్మించిన సిసి రోడ్లు పైకి అయ్యి మా ఇండ్లు కిందకి అవుతున్నాయి.తద్వారా వర్షం వచ్చినప్పుడు, ఇండ్లలోని మురుగునీరు రోడ్డుపై పడే నీరు మొత్తం కూడా మా ఇండల్లోకి చేరుతాయి.సిసి రోడ్డు నిర్మించే క్రమంలో రోడ్ల మధ్య మధ్యలో నీరు పోయే విధంగా పైపులను ఏర్పాటు చేయాల్సి న అధికారులు,కాంట్రాక్టర్ అవి వెయ్యకుండానే రోడ్లు పని పూర్తి చేశారు.రోడ్డు





వేసిన మరుసటి రోజు నుండి వేసిన రోడ్డుపైనే ట్యాంకర్ల ద్వారా నీటిని పోస్తూ క్యూరింగ్ చేస్తున్నారు. సిసి రోడ్డు నిర్మించే నియమ నిబంధనలు ప్రకారం రోడ్డు వేసిన తర్వాత పైన సిమెంట్ లేదా మట్టితో తొట్టెలు కట్టి వాటిలో నీరు పోస్తూ క్యూరింగ్ చేయాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా రోడ్డు పోసిన మరుసటి రోజు నుండే ట్రాక్టర్ ట్యాంకర్ ద్వారా రోడ్డుపై నీరు చల్లుతున్నారు.సంబంధిత కాంట్రాక్టర్లు బిల్లులు చెల్లించుకునేలా అధికారులతో ఒప్పందాలు కుదుర్చుకొని ఈ విధంగా చేస్తూ ఉంటే సంబంధిత శాఖ అధికారులు రాకపోవడం,ఫోన్ చేస్తే వారు ఫోన్ కు సమాధానం ఇవ్వకపోవడంలో మర్మం ఏమిటో వారికే తెలియాలి. ఇప్పటికైనా సంబంధిత జిల్లా కలెక్టర్ మా యొక్క ఎస్సీ కాలనీ సందర్శించి నిధుల దుర్వినియోగంపై పూర్తి విచారణ జరిపి అడ్డగోలుగా పోసిన రోడ్లకు నిధులు మంజూరు చేయకుండా చేయాలని ఒక ఎస్సీ కాలనీ వాసులుగా అధికారులను డిమాండ్ చేస్తున్నాం.

## నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిసిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయం.సాయి ప్రకాష్,పంచాయతీరాజ్ ఏఈ,

ఏటూరునాగారం. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులతో ఏటూరు నాగారం మండల కేంద్రంలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టే క్రమంలో ఒక ప్రాంతంలో మూత్రశాల,స్నానాల గది సిసి రోడ్డు నిర్మాణంలో అంతర్భాగం అయినా మాట వాస్తవమే. రహదారి నిర్మాణంలో అడ్డుగా ఉన్న మూత్రశాలను, స్నానాల గదిని తొలగించాలని ఆ ప్రాంతానికి చెందిన గ్రామపంచాయతీ కార్యదర్శికి మోఖికంగా తెలియజేశాం.మరో రెండు రోజులలో వ్రాతపూర్వకంగా కార్యదర్శి మరో మారు విషయం తెలియజేస్తాం.సంబంధిత విద్యుత్ శాఖ అధికారికి కూడా ఈ విషయం తెలియజేస్తాం.సిసి రోడ్డు మధ్యలో ఉన్న కరెంటు స్తంభం తొలగించాలని ఆదేశాలు ఇస్తాం.రోడ్ సిసి రోడ్డు నిర్మాణ క్రమంలో ప్రభుత్వ నియమనిబంధన విరుద్ధంగా రోడ్డు నిర్మాణం జరిగితే, నియమ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన సిసి రోడ్డు పనులను రికార్డు చేయకుండా నిలుపుదల చేసి బిల్లులు మంజూరు చేయం.అధికారుల నిరక్ష్యంతో ప్రజా ప్రభుత్వానికి మచ్చ..?ములుగు జిల్లాని అభివృద్ధి పథంలో నడిపించడానికి మంత్రి సీతక్క అహర్నిశలు కృషి చేస్తూ జిల్లాకి నిధుల వరద పారిస్తోంది. మునిపెన్నడూ లేని విధంగా గ్రామాలలో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టింది. కానీ ఈ క్రమంలో కొందరు కాంట్రాక్టర్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు కుమ్మక్కై సిసి రోడ్ల నిర్మాణ పనులలో మేము ఫలానా రాజకీయ నాయకుడి మనుషులమంటూ రోడ్ల నిర్మాణ పనులలో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినబడుతున్నాయి. అధికార పార్టీ నేతల అండతోనే కాంట్రాక్టర్లు చెల్లరేగుతున్నారంటూ ప్రతిపక్ష నేతలు సెటైర్లు వేస్తున్నారు.ఇటువంటి కొందరు కాంట్రాక్టర్లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారుల తీరుతో ప్రజా ప్రభుత్వానికి మచ్చ వస్తుందని సగటు కాంగ్రెస్ కార్యకర్త ఆవేదన చెందుతున్నాడు. ఇటువంటి తప్పులు పునరావృతం కాకుండా మంత్రి సీతక్క, ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.



## జన సందోహంతో కాళేశ్వర క్షేత్రం..

**కాళేశ్వరం, మే 25,** ప్రభాతవార్త సరస్వతి పుష్కరాలకు 11వ రోజు – భక్త జనసందోహంతో కాళేశ్వరం క్షేత్రం ఉత్సాహవంతంగా మారింది సరస్వతి నదీ పుష్కరోత్సవాలు 11వ రోజు కూడా అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. తెల్లవారుజామున నుండే భక్తుల రద్దీ పెరిగి, పెద్ద ఎత్తున భక్తులు కాళేశ్వరం చేరుకుంటూ పుష్కర స్నానాలను ఆచరిస్తున్నారు. త్రివేణి సంగమం నదీతీరంలో పవిత్ర పుణ్య స్నానాలు చేసి, భక్తులు స్వామి వారి దర్శనానికి దేవాలయానికి చేరుకుంటున్నారు. స్నానానంతరం భక్తులు కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయానికి చేరుకుని దైవదర్శనం చేసుకున్నారు. దేవస్థానం అధికారులు, జిల్లా యంత్రాంగం పుష్కర ఏర్పాట్లను, దర్శనానికి అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఏర్పాట్లుపై అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. నిర్వహిస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం ఘాట్ వద్ద బట్టలు మార్చుకునే గదులు, మంచినీరు, ప్రాథమిక చికిత్సా కేంద్రాలు, పోలీసు సహాయం, అపరిశుభ్రత నివారణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయబడ్డాయి. తాత్కాలిక బస్ స్టాండ్ నుండి సరస్వతి ఘాట్ వరకు, అక్కడి నుండి దేవాలయం సమీపం వరకు ఆర్టీసీ, సింగరేణి ఉచిత షటిల్ బస్సులు ఏర్పాటు ద్వారా భక్తులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించారు. పరిశుభ్రత, భద్రత మరియు శాంతిభద్రతల పరిరక్షణపై జిల్లా కలెక్టర్ నిత్యం సమీక్ష నిర్వహిస్తున్నారు. పుష్కర సందర్భంగా అన్నదాన కా ర్యక్రమాలు, వైదిక కార్యక్రమాలు, సాయంత్రం సరస్వతి నవరత్న మాలా హారతి, సాంస్కృతిక భక్తి ప్రదర్శనలు నిర్వహించబ డుతున్నాయి. ప్రజలు పుష్కరాలను ఆచార సంప్రదాయాలకు తగ్గట్టు నిర్వహిస్తూ, నిబంధనలు పాటిస్తూ పాల్గొనాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. స్నానానం తరం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దర్శనం.అధికారులు సమర్థవంతమైన ఏర్పాట్లు. శుభ్రత, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ.డఅన్నదానాలు, వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.









## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**తరిగొప్పుల, మే 25 ప్రభాతవార్త:**

తరిగొప్పులమండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల 2000-01 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 25




సంవత్సరాల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం జరుపుకున్నారు. అప్పటి పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా పాల్గొన్న ఉపాధ్యాయులు కమలాకర్, సుధాకర్, వెంకటరెడ్డి, శ్రీనివాస్, సుధాకర్ రావు, సుధాకర్, వెంకయ్య, రాజు కుమార్, జయమ్మ, వేణు గోపాల్, రాజ కొమురయ్య, ఆంజనేయ చారిలకు విద్యార్థులు పూలమాలలు వేసి శాలువాలతో సన్మానించి వారి విద్యా సంవత్సర జ్ఞాపికలను అందించారు. అనంతరం పాఠశాలకు పద్దెనమిది వేల విలువ గల బీరువా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రవీందర్, స్కూల్ ఛైర్మన్ దామర కరుణ, పూర్వ విద్యార్థి మిత్రులు పాల్గొనారు.

## నిరుపేదలకు అండగా కాంగ్రెస్

**నర్మెట, మే 25 ప్రభాతవార్త:**

నిరుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్ అన్నారు. నర్మెట మండలంలోని దొంగలతండా గండిరామారం గిరిజన సామాజిక వర్గ నిరుపేద కుటుంబానికి



చెందిన కుర్ర బాలికి వెన్నెముక సమస్య వ్యాధితో బాధపడుతుండగా ఈ విషయాన్ని కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపూర్ కిరణ్ కుమార్ దృష్టికి రాగా వెంటనే బీసీ సంక్షేమ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుపగా స్పందించి వెంటనే 2.50లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. అట్టి ఎల్ఓసిని ఆదివారం కిరణ్ కుమార్ బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు పొన్నం ప్రభాకర్, నాగపురి కిరణ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెవుల పరుశరాములు రాజకుమార్, మల్లేష్, మధు గుప్త, అంజయ్య, గొట్టే రాజశేఖర్, రామకృష్ణ, భోజ్జా నాయక్, గోపగోని నరేష్, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ కులస్తుల సంఘం అధ్యక్షుడి ఏకగ్రీవ ఎన్నిక

**బచ్చన్నపేట, మే 25 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండల కేంద్రంలో మాదిగ కులస్తుల అధ్యక్షుడి ఎన్నికను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, కుల పెద్ద మనిషిగా కర్రే శ్రావణ్ కుమార్ ను ఏకగ్రీవ ఏనుకుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంధ మల్ల జంపయ్య, గంధ మల్ల నరేందర్, అల్వాల నర్సింగరావు, అల్వాల్ రాజు, అల్వాల రాజేష్, భావన్లపల్లియాదగిరి, బావుండ్లపల్లి పెంటయ్య, పైసా బిక్షపతి, పైసా రాజశేఖర్, రాగి చెట్టి అబ్బాయిలు, రాగిశెట్టి సాయిబాబు, కర్రే లక్ష్మీనారాయణ, గంధమల్ల కిష్టయ్య, టేకులపల్లి సంపత్, బావున్నా పెల్లి పరుశురాములు, అల్వాల దయాకర్, గుడ్ల మల్లేష్, పైసా సిద్దులు, భావన్లపల్లి బాలరాజు, అల్వాల ఇస్తారి, అల్వాల గాలయ, కర్రె రామచంద్రం, కర్రే వెంకటయ్య, రాగి చెట్టు లక్ష్మణ్, కర్రె శ్రీను, కర్రీ యాదగిరి, భావన్లపల్లి ప్రశాంత్, గంధ మల్ల చంద్రం, రాగి చెట్టు కిషన్, మేడి సిద్ధులు, పైసా ప్రసాద్, అల్వాల పరుశరాములు, ఉప్పలయ్య, నరేష్, బాబులు, త రుణ్, తదితరులు పాల్గొన్నారు.



## పిఎస్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షునిగా దూడల రమేష్

**నర్మెట, మే 25 ప్రభాతవార్త :**

నర్మెట మండల పరిధిలోని పిఎస్ హెచ్‌ఎంల సంఘం అధ్యక్షునిగా దూడల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బండారు యాకయ్య ఏకగ్రీవంగా



ఎన్నికయ్యారు. ఆదివారం మండల కేంద్రంలో సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి నట్లు తెలిపారు. అనంతరం మండలశాఖ ఎన్నికలు నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా పాతూరి ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా లక్ష్మీ, కార్యదర్శిగా పి.యాదగిరి ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు రమేష్ మాట్లాడుతూ ఇప్పటివరకు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలను చెల్లించాలని, పిఆర్సి నివేదిక అమలు చేయాలని, రిటైర్డ్ ఉపాధ్యాయులకు సంబంధించిన గ్రాట్యుటి ఇతర అమోంట్ చెల్లించాలని, పి.ఎస్ హెచ్‌ఎంల పోస్టులు ఏర్పాటు చేసి పాఠశాలలో పిఎస్ హెచ్‌ఎంలను ఉంచాలని, 47వ ఆర్థికేతర సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని తీర్మానం చేశారు.

## ఆర్ట్స్ కళాశాల ఉపాధి శిక్షణ అధికారిగా జితేందర్!

**ఎడ్యుకేషన్ కేయూ, మే 25 ప్రభాతవార్త :**

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో ఉపాధి, శిక్షణ కేంద్రం( ప్లేస్మెంట్ సెల్) అధికారిగా డాక్టర్ లాదెళ్ల జితేందర్ ను నియమిస్తూ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్



ఆచార్య సుంకరి జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జ్యోతి మాట్లాడుతూ కళాశాలలో నిర్వహిస్తున్న ఉపాధి కల్పన, శిక్షణ కేంద్రం ద్వారా వివిధ పోటీ పరీక్షలకు శిక్షణ ఇప్పించడం, వివిధ కంపెనీలలో ఉద్యోగ కల్పన చేపట్టుటకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని కళాశాల విద్యార్థులు వివిధ కంపెనీలలో జరుగు ఇంటర్వ్యూలకు వెళ్లే ముందు శిక్షణ ఇప్పించడం ప్రధాన ఉద్దేశంతో కేంద్రం ఏర్పాటు చేశామని ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. ఉపాధి కల్పన అధికారిగా నియమించబడిన జితేందర్ ను కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు, విద్యార్థులు సిబ్బంది అభినందించారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ వైర్లు తగిలి పాడి గేదె మృతి

### -జీవనోపాధి కోల్పోయిన నిరుపేద కుటుంబం

**పర్వతగిరి, మే 25, ప్రభాతవార్త**

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతో ఒక నిరుపేద కుటుంబం జీవనోపాధి



కోల్పోయింది. మండలంలోని అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన ఇదిగాని యాకలక్ష్మీ పాలు అమ్మకం, వ్యవసాయ కూలీగా జీవనోపాధి పొందుతుంది, ఎప్పటిలాగనే తన పాడి గేదెను మేత కోసం పొల్లాల్లో మేపుతున్న క్రమంలో కూలిపోయిన విద్యుత్ స్థంభం తీగలకు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. ఇదే ప్రాంతంలో గత సంవత్సరం కూడా పాడి గేదె మృతి చెందిన కూడా విద్యుత్ సిబ్బంది మేలుకోనకపోవడం వల్ల మరో మూగ జీవి మృత్యువాత పడింది. జీవనాధారం కోల్పోయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నారు.

## రెండు కార్లు డీ... ఒకరు మృతి...

**కాటారం, మే 25, ప్రభాతవార్త**

363 సీ జాతీయ రహదారిపై కాటారం శివారులో రెండు కార్లు ఢీకొన్న ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..రంగారెడ్డి కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న దుర్గోజీ కుటుంబ సభ్యులు 9 మందితో కలిసి టవేరా కారులో కాళేశ్వరం సరస్వతి పుష్కరాలకు వెళ్తున్నారు. సూర్యాపేట జిల్లా నెరేడుచర్లకు చెందిన రేషన్ డీలర్ లక్ష్మీ ్మ నరసింహారావు కుటుంబం 5గురు కుటుంబ సభ్యులతో కలిసి కారులో కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లి తిరుగుపయణమయ్యారు. ఈ క్రమంలో కాటారం మహాదేవపూర్ మార్గమధ్యంలో కాటారం శివారులో ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొన్నాయి. కారు రహదారి పక్కకు దూసుకెళ్లింది. ప్రమాద ధాటికి రెండు కార్ల ముందు భాగం దెబ్బతిన్నాయి. కారులో చిక్కుకుపోయిన వారిని స్థానికులు బయటకు తీశారు. క్షతగాత్రులను అంబులెన్స్ లో భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని జేసీబీ సహాయంతో వాహనాలను పక్కకు జరిపి ట్రాఫిక్ క్రమబద్ధీకరించారు. భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా న్యాయవాది కుటుంబానికి చెందిన లలిత అనే మహిళ ఆసుపత్రికి తరలించగా మృతి చెందింది. తీవ్రగాయాలైన వారికి చికిత్స అందిస్తున్నారు.

## ప్రశాంతంగా యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష

**ప్రభాత వార్త సుబేదారి:**

హనుమకొండ జిల్లా లోని వివిధ పరీక్షా కేంద్రాలలో నిర్వహించిన యూపీఎస్సి సివిల్ సర్వీస్ ప్రిలిమ్స్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 4141మంది అభ్యర్థులు పది పరీక్షా కేంద్రాలను కేటాయించగా ఉదయం 9:30 నుండి 11:30 గంటల వరకూ జరిగిన మొదటి సెషన్ పరీక్షకు 2435 మంది అభ్యర్థుల హాజరై పరీక్ష రాశారు. 1706మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం 2:30 నుండి 4:30 గంటల వరకు జరిగిన రెండో సెషన్ పరీక్షకు 2422 మంది పరీక్ష రాశారు. 1719మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారు. యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు నిర్వహిస్తున్న పలు పరీక్షా కేంద్రాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సందర్శించారు. వడ్డేపల్లి లోని పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలోని పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలోని ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల నిర్వహణకు తీసుకున్న చర్యల గురించి ఆయా పరీక్షా కేంద్రాలకు సంబంధించిన అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.





# కాటారం వార్త

## తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం తక్షణమే కొనుగోలు చేయాలి

**బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్**

*కాటారం, మే 25, ప్రభాతవార్త*



కాటారం మండలం దేవరంపల్లి రేగులగూడెం వద్ద కొనుగోలు కేంద్రాలను బహుజన్ సమాజ్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్, నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు రాజబాబు వడ్ల కొనుగోలు కేంద్రాలను సందర్శించి వారు మాట్లాడుతూ..ఐకెపి మరియు పిఎసిఎస్ కొనుగోలు కేంద్రాలలో యాసంగి వడ్ల పంటను కొనుగోలు కేంద్రాలలో పోసి మ్యాచరు వచ్చి, సుమారు 25 రోజులు గడుస్తున్నప్పటికీ లారీల సమస్య వల్ల, కాంటా పెట్టక పోవడంతో కొనుగోలు కేంద్రాల వద్దనే రైతు అరుగలం కష్ట పడి పండించినటువంటి వడ్లపంట ఉండడంతో ఆకాలంగా రెండు, మూడు రోజులు గా కురిసిన వర్షాలు చేత కొనుగోలు కేంద్రాలలో పోసిన ఉన్నటువంటి పంట అంతా కూడా వర్షానికి నాని మొలకెత్తడం జరిగిందని, తడిచినటువంటి వడ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు వెంటనే కొనుగోలు కేంద్రాలను సందర్శించి త్వరితగతిన రైతుల యొక్క సమస్య పరిష్కరించాలని, తక్షణమే కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బిఎస్ పి సీనియర్ నాయకులు ఏట సంపత్, రైతులు పాల్గొన్నారు.

## కోల్ లారీల లోడింగ్ కాంటాలో తేడాలు

**- అన్‌లోడింగ్ వద్ద రూ.5వేల వరకు నష్టం**

**- సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

*మణుగూరు, ప్రభాతవార్త, మే25 :*

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా లారీల కోల్ లోడింగ్‌లో కాంటా తేడాలు వస్తున్నాయని, అన్‌లోడింగ్ వద్ద ప్రతిలారీకి సుమారు రూ.4వేల నుంచి రూ.5వేల వరకు నష్టం వస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు సీపీఐ కార్యాలయంలో మణుగూరు లారీ ఓనర్స్, కోల్‌ట్రాన్స్‌పోర్టు అసోసియేషన్ల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మణుగూరు ఏరియా అధికారులు వెంటనే కోల్ కాంటాలో వస్తున్న తేడాలను సరిచేయాలని, లోడింగ్, అన్‌లోడింగ్ వద్ద వివరాలు సరిగ్గా ఉండేలా చూడాలన్నారు. లోడింగ్, అన్‌లోడింగ్‌లలో అవకతవకలపై సింగరేణి అధికారులు దృష్టిపెట్టాలన్నారు. ఇప్పటికే బొగ్గులోడింగ్ సరిగాలేక లారీఓనర్లు, కోల్‌ట్రాన్స్‌పోర్టర్లు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ తేడాలవల్లనే కొత్త పర్మిట్లు కూడా రావట్లేదన్నారు. మణుగూరు ఏరియా కోల్‌కాంటాలో లారీలకు లోడింగ్ చేసి సీల్‌వేసి లేబుల్‌ప్రకారం కంపెనీలకు బొగ్గు పంపిస్తే అన్‌లోడింగ్ చేసే దగ్గర కాంటా వేస్తు తేడా వస్తుందని అన్నారు. ఇప్పటికే ఆరు కంపెనీలలో ఇదే పరిస్థితి ఉందని, కోల్ ట్రాన్స్‌పోర్టర్లు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. కోల్ సప్లై చేసినప్పటికీ ఇన్‌టైంలో ఓనర్లకు కిరాయిలు ఇవ్వకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని, వీటన్నింటికి మణుగూరు ఏరియా జీఎం, అధికారులు కారణమవుతున్నారని, వెంటనే లారీ ఓనర్లకు, కోల్‌ట్రాన్స్‌పోర్టర్లకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, కోల్‌ట్రాన్స్‌పోర్టు, లారీఓనర్స్ అసోసియేషన్ల అధ్యక్ష, కార్యదర్శులు చందర్‌రావు, వీకేఎం.ప్రసాద్, మురళీ, సత్యనారాయణ, సురేందర్‌రెడ్డి, గోవింద్, మిడిదొడ్ల నాగేశ్వరరావు, వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి సంగమ పుష్కరాలలో పితృదేవతలకు పిండ ప్రదనాలు

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*

గోదావరి, ప్రాణహిత, సరస్వతీ నదుల త్రివేణి సంగమం పుష్కరాలలో పితృదేవతలకు పిండ ప్రధానాలు చేస్తున్నారు. దక్షణ కాశీ ఐన కాళేశ్వరంలో (12) సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఈ పుష్కరాలలో పితృదేవతలతో పాటు (33) మంది బంధువులకు పిండ ప్రదానాలు చేయవచ్చని, తద్వారా వారి ఆత్మ వివిధ రూపాలలో వచ్చి పిండాలను స్వీకరించి మనస్ఫూర్తిగా ఆత్మ శాంతిగా ఉంటాయని, స్వామి శేఖరం శ్రీశైలం పండితులు తెలిపారు, మే 14, రాత్రి మిధునరాశిలో బృహస్పతి ప్రవేశించిన సమయం నుండి 12 రోజుల పాటు గోదావరి, ప్రాణహిత, అంతర్వాహిని సరస్వతి



నదులు కలిసి సరస్వతి మహా పుష్కరాలు ప్రారంభమయ్యాయని, సాధారణ సమయాలలో తండ్రి, తల్లి, తాతలు పితృదేవతలకు మాత్రమే పిండ ప్రదానాలు చేయడం జరిగేవని, ఈ సరస్వతీ పుష్కరాలలో మన పితృదేవతలతో పాటు కుల బంధువులు (33) మందికి పిండ ప్రదానాలు చేస్తే వారికి ఆత్మలకు మనశ్శాంతి చేకూరుతుందన్నారు. నల్ల నువ్వులు, పంచామృతాలతో పిండ ప్రదానాలు ఈ సరస్వతీ పుష్కరాలలో భక్తులు అధిక సంఖ్యలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పితృదేవతలకు పిండాలు సమర్పించడం జరుగుతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కాశీ తదితర ప్రాంతాల నుండి వచ్చిన వేద పండితులు భక్తులకు అందుబాటులో ఉంటూ పిండ ప్రదానం చేస్తున్నారని ఆయన తెలిపారు.

## ఉద్యోగులకు క్రీడలు నిర్వహించడం కొత్త ఉత్తేజాన్ని ఇస్తుంది

**- ఐటీడీఏ అధికారులు, సిబ్బందికి క్రికెట్ టోర్నమెంట్**

**- ప్రారంభించిన ఐటీడీఏ పీవో రాహుల్**

*పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:*

ప్రతిరోజు తాను పనిచేసే కార్యాలయంలో, అధికారులు ఆకస్మిక పర్యటనలకు వెంట వెళ్లి విధి నిర్వహణలోబాధ్యతగ పనిచేసి ఇంటి సభ్యుల పట్ల కూడా సమయం కేటాయించలేక సతమతమవుతున్న ఉద్యోగులకు సరదాగా ఇటువంటి క్రీడలు నిర్వహించడం మనసుకు ప్రశాంతత చేకూరి శరీరంకు కొత్త ఉత్తేజాన్ని ఇస్తోందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. ఆదివారం నాడు కిన్నెరసాని లోని మోడల్ క్రీడా పాఠశాల మైదానములో ఐటీడీఏ భద్రాచలం అధికారులు మరియు సిబ్బంది ఏ టి డి ఓ ల పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఆటవిడుపుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో ఆయన పాల్గొన్నారు. ఐటిడిఏ అధికారులు సిబ్బంది స్పోర్ట్స్ ఆఫీసర్ సమక్షంలో ఐటిడిఏ పిఓ టాస్ వేసి క్రికెట్ పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయాలలో పనిచేసే అధికారులతో పాటు తన సిబ్బంది ప్రతిరోజు కార్యాలయాలకు వివిధ పనులపై వచ్చే ప్రముఖులకు మరియు గిరిజన ప్రజలకు వారికి కావలసిన పనులు చేసి పెట్టి విధినిర్వణంలో అలసి సొలసి ఉన్న



ఉద్యోగస్తులకు ఇటువంటి క్రీడలు మనసుకు ఉల్లాసాన్ని ఇస్తాయని, అంతేగాక శారీరకంగా మానసిక ఒత్తిడి నుండి దూరంగా ఉండడానికి ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఉద్యోగస్తులు శారీరక, మానసిక ఒత్తిడి నుండి బయటపడడానికి అప్పుడప్పుడు ఇటువంటి క్రీడలు నిర్వహించడం వలన మేధాశక్తి పెరిగి విధినిర్వహణలో తమ వంతు బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించడానికి ఈ క్రీడలు దోహదం చేస్తాయని అన్నారు.

ఐటీడీఏ పీవో గా బాధ్యతలు చేపట్టి దాదాపు 11 నెలల కాలంలోనే గిరిజన కుటుంబాల అభివృద్ధి పట్ల ఎంతో కృషి చేస్తున్నారని, గిరిజన విద్యార్థుల విద్యాభ్యాసం మెరుగుపడడానికి ఎన్నో రకాల ప్రణాళికలు తయారుచేసి వారి విద్యాభివృద్ధికి పాటుపడ్డారని, అందుకు నిదర్శనం ఈ సంవత్సరం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల వసతి గృహాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల ఫలితాలె ఇందుకు నిదర్శనమని అలాగే అంతరించిపోతున్న గిరిజన సంస్కృతి సాంప్రదాయాలను ప్రాచుర్యంలోకి తేవడానికి ఐటీడీఏ భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటుతో పాటు అలాగే ఆర్గానిక్ ఫుడ్ కూడా అందుబాటులో తీసుకువచ్చిన ఘనత ప్రాజెక్టు అధికారికి దక్కుతుందని, గిరిజనులకు సేవలు చేస్తున్న ఉద్యోగాలలో ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని నింపాలని నూతన వరవడిని తీసుకురావడం మరియు ఉద్యోగుల నైపుణ్యాలను వెలికితీయడానికి మంచి టోర్నమెంట్స్ ఏర్పాటు చేసినందుకు ఉద్యోగస్తులు ఆయనకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఏటీడీవోల జోన్లుగా నిర్వహించిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో హోరా హోరీగా జరిగిన ఈ టోర్నమెంట్ లో భద్రాచలం ఏ టి డి ఓ టీం పై భద్రాచలం ఐటీడీఏ పీవో క్రికెట్ టీం కప్పును సొంతం చేసుకుంది, టీం రన్నర్ గా ఏ టి డి ఓ భద్రాచలం టీం నిలిచింది.

ఈ క్రికెట్ టోర్నమెంట్ కు ఐటిడిఏ భద్రాచలం కార్యాలయం మరియు స్పోర్ట్స్ ఆఫీసర్ గోపాలరావు నేతృత్వంలో నిర్వహించడం జరిగిందని, ఈ టోర్నమెంట్ కు అంపైర్లుగా రామారావు, వెంకటేశ్వర్లు వ్యవహరించారని అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ లో విజేతలుగా, రన్నర్ గా నిలిచిన బృందం తో పాటు క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట ఏటీడీవో చంద్రమోహన్, స్పోర్ట్స్ అధికారి గోపాలరావు, ఏ ఎస్ ఓ వెంకట్ నారాయణ, నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ శంకర్, ఎం. బాలు, పి. వెంకటేశ్వర్లు, హరికృష్ణ, వార్డెన్ కబీర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా అభివృద్ధికి సహకరించడం సింగరేణికే గర్వకారణం

**- తెలంగాణ ప్రాంత విద్యాభివృద్ధికి సింగరేణి పూర్తి సహకారం: సీఎండీ బలరామ్**

**- సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన ఈ సీ ఈ భవంతి ప్రారంభం**

*కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:*

వందేళ్లకు పైగా సుదీర్ఘ చరిత్ర కలిగి అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ఉస్మానియా యూనివర్సిటీలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో తరగతి గదుల నిర్మాణానికి సహకరించడం తమ సంస్థకు ఎంతో గర్వకారణంగా ఉందని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. తెలంగాణలో విద్యా రంగాన్ని ఆధునీకీకరించాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతంలో విద్యాభివృద్ధికి తన వంతు సహకారాన్ని ఎప్పుడూ అందిస్తూ వస్తోందని పేర్కొన్నారు. ఆదివారం ఉదయం ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో డిపార్ట్మెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ శాఖ లో దాదాపు రెండు కోట్ల రూపాయల సింగరేణి సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన తరగతి గదుల కాంప్లెక్స్ ను ఆయన యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొలుగారం తో కలిసి ప్రారంభించారు. సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియాలో ఉస్మానియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో మైనింగ్ ఇంజినీరింగ్ కళాశాలను ప్రారంభించడానికి కూడా పూర్తిస్థాయిలో సహకరించిందని, అలాగే ప్రస్తుత ఉస్మానియాలోని మైనింగ్ ఇంజినీరింగ్ విభాగంలో సింగరేణి తరఫున అధ్యాపకులను కేటాయించిందని, ప్రొఫెసర్ చైర్ పథకం కింద నిధులు కూడా కేటాయించిన విషయాన్ని గుర్తుచేశారు. ఇవే కాకుండా పెద్దపల్లి జిల్లాలో జేఎన్టీయూ కళాశాల ఏర్పాటుకు పూర్తి సహకారం అందించినట్లు తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఉప కులపతి శ్రీ కుమార్ మొగులారం మాట్లాడుతూ... 13 దశాబ్దాల చరిత్ర గల సింగరేణి సంస్థ తెలంగాణ ప్రాంతానికి గర్వకారణమని, ఉస్మానియా యూనివర్సిటీకి సింగరేణి అందించిన ఆర్థిక సహాయం మరువలేనిదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో మైనింగ్ బోధన తిరిగి ప్రారంభించేందుకు కూడా పూర్తి సహకారం అందించిందని కొనియాడారు. ఇకపై కూడా సింగరేణి తన సహకారం అందించాలని కోరారు. ఉస్మానియా వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.నరేశ్ రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్, ఈసీఈ విభాగ అధిపతి ప్రొఫెసర్ డి.రామకృష్ణ, సింగరేణి అధికారులు ఎన్.భాస్కర్, జి.రమేశ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో మే 27 నుండి చివరి విడత ఉపాధ్యాయ శిక్షణలు

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :
స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పెద్ద పెండ్యాల , ధర్మసాగర్ లో తెలుగు, హిందీ, భౌతిక జీవశాస్త్రల 6 నుండి 10వ తరగతికి బోధించే ప్రభుత్వ, స్థానిక సంస్థల, కేజీబీవీల, తెలంగాణ మోడల్ పాఠశాలల, తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాలలకు చెందిన నిర్దేశించిన ఉపాధ్యాయులు ఈనెల 27వ తేదీ నుండి 31 వరకు తుది విడత శిక్షణకు హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ విడతలో హాజరు కాని తెలుగు, హిందీ, భౌతిక, జీవశాస్త్రాలకు చెందిన ఉపాధ్యాయులు కూడా ఈ మూడవ విడత శిక్షణలో హాజరు కావచ్చని ఆమె తెలిపారు. ఉపాధ్యాయు లందరూ కూడా ఉదయం 9:00 నుండి సాయంత్రం 5 గంటలవరకు జరుగు శిక్షణలో మొబైల్ ఫోను, సంబంధిత విషయాల వారి పాఠ్య పుస్తకాలను తీసుకొని రావాలని కోరారు. ఉర్దూ మీడియానికి చెందిన భౌతిక మరియు జీవశాస్త్రాలకు చెందిన ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యాయులు కూడా ఈ వేదికలోనే శిక్షణకు హాజరుకావాలని హనుమకొండ డి ఈ ఓ తెలిపారు.

## బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు స్క్రూటినీకి హాజరు కావాలి

### డి. ఈ ఓ.వాసంతి

ప్రభాతవార్త విద్యా విభాగం హనుమకొండ మే 25 :
హనుమకొండ జిల్లా నుండి బెస్ట్ ప్రాక్టీసెస్ కు అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు అందరూ ఈనెల 26వ తేదీన (సోమవారం రోజు) మధ్యాహ్నము రెండు గంటలకు స్థానిక ఢిల్లీ పబ్లిక్ స్కూల్, పెద్ద పెండ్యాల నందు స్క్రూటినీకి హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి డి. వాసంతి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎస్సీఈఆర్టీ వెబ్సైట్ ద్వారా ఎస్సిఇఆర్టి ప్రకటన ప్రకారం హనుమకొండ జిల్లాకు చెందిన 39 మంది ఉపాధ్యాయులు తమ తమ పాఠశాలలో బెస్ట్ ప్రాక్టీసెస్ అమలు చేస్తున్నట్లు అప్లై చేసుకున్నారని, ఇలా అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయుల నుండి మూడు ఉత్తమ ప్రాక్టీసులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని, దాని కోసము అప్లై చేసుకున్న ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు మధ్యాహ్నము రెండు గంటలకు తమ యొక్క పిపిటి, ఆడియో విజువల్ డెవలప్మెంట్ ఇన్ఫర్మేషన్ తో మరియు ఇతర మెటీరియల్ తో హాజరుకావాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.

## బలగం ఫేమ్ అంజన్న (జీవి బాబు) కన్నుమూత

### అనారోగ్యంతో వరంగల్లో మృతి చెందిన జీవీ బాబు

మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :
బలగం సినిమా నటుడు అంజన్న (జీవి బాబు) అనారోగ్యంతో ఆదివారం వరంగల్లోని ఒక హాస్పిటల్ లో మృతి చెందాడు. కమెడియన్ వేణు యెల్దండి



దర్శకత్వం, దిల్ రాజు ప్రొడక్షన్ లో వచ్చిన సినిమాలో బాబు హీరో ప్రియదర్శి తాతగా నటించి ఆకట్టుకున్నారు. గత కొన్ని రోజులుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో డయాలసిస్ పొందుతున్నారు. ఈ మధ్యే బలగం డైరెక్టర్ వేణు యెల్దండి, హీరో ప్రియదర్శి గారు జీవి బాబు వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం అందించారు. బలగం చిత్ర బృందంలోని సభ్యులు బాలు కాయితి, ఆకునూరి దేవయ్య, బలగం కొమురమ్మ లు ఆస్పత్రికి వెళ్లి పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వచ్చారు. డైరెక్టర్ వేణు యెల్దండి జీవి బాబు సతీమణితో ఫోన్లో మాట్లాడి ఓదార్చారు. జీవి బాబుకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇంతలోనే జీవి బాబు మరణించడం బాధాకరమని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని డైరెక్టర్ వేణు యెల్దండి పేర్కొన్నారు. హీరో ప్రియదర్శి జీవి బాబు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. జీవి బాబు రంగస్థల నటుడు.. బలగం సినిమా తర్వాత రజకార్ సినిమాలో కూడా నటించారు. మొత్తం ఇప్పటికి జీవి బాబు 20 సినిమాలకు పైగా నటించిన.. బలగం సినిమాతో గుర్తింపు వచ్చింది.

## తెలంగాణ ఉద్యమంలో టీజేఎఫ్ పాత్ర అద్వితీయం

### ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ....

మే 25, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :
తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం లో జర్నలిస్టుల పాత్ర అద్వితీయం అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ఆవిర్భవించి 25 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల హైదరాబాద్ జలవిహార్ లో టీజేఎఫ్ రజతోత్సవ



సంబురాల గోడ పత్రిక ను శనివారం ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హనుమకొండ బాలసముద్రం లోని ప్రజాభవన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు నినాదం తో టీజేఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర సాధనకోసం జర్నలిస్టులు అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్( హెచ్ 43) హనుమకొండ జిల్లా కమిటీ అధ్యక్షులు మస్కపురి సుధాకర్, ప్రధాన కార్యదర్శి అర్జం. రాజ్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీఆర్ లెనిన్, రాష్ట్ర నాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, కక్కెర్ల అనిల్ కుమార్, పోగాకుల అశోక్, గోకారపు శ్యాం, వేణు గోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు

## టీ జి ఎస్ ఆర్ టి సి వెల్ఫేర్ బోర్డు కమిటీల సమావేశం రద్దు చేయాలి

### ప్రవేటు ఏజన్సీల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించే విధానం మానుకోవాలి

### టీ జి ఎస్ ఆర్టీసీ జాయింట్ యాక్షన్ కమిటీ డిమాండ్

మే 25, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్:
06.05.2025 రోజున సచివాలయంలో రితిది నాయకులతో జరిగిన చర్చల సందర్భంగా గౌరవ రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ గారు సమస్యల పరిష్కారానికి ఇచ్చిన హామీలలో యూనియన్ల పునరుద్ధరణ కూడా ఉంది. అయినా కూడా ఆర్టీసీ యాజమాన్యం వెల్ఫేర్ బోర్డ్ మీటింగ్ గురించి సర్క్యులర్ జారీచేయడం పుండు మీద కారం చల్లి నట్లుగా ఉందని, అలాగే ఈ సర్క్యులర్ వలన ప్రభుత్వం ఇచ్చిన హామీలకు అడ్డు పడే విధంగా ఉందని జాక్ భావిస్తుంది. అలాగే విద్యుత్ బస్సులను కేంద్ర ప్రభుత్వంతో నేరుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పంద్ద చేసుకుంటున్నదని,ప్రవేట్ కార్పొరేట్ సంస్థలతో ఈ బస్సు లు తీసుకొస్తే సహించమని ఈ చర్యల వలన ప్రభుత్వం మీద కార్మికులకు నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మీద నమ్మకంత జాక్ సమ్మె వాయిద వేసుకుని వారు ఇచ్చిన హామీలు కొన్ని పరిష్కారం అవుతాయని వేయి కళ్ళతో కార్మిక వర్గం ఎదురు చూస్తున్న సమయం లో ఎండి ఇటువంటి సర్క్యులర్ ద్వారా రెచ్చగొట్టే చర్యలకు పాల్పడడం సమంజసం కాదని జాక్ నాయకులు అన్నారు ఆర్టీసీలో ఎన్నడూ లేని విధంగా ప్రవేటు ఏజన్సీ ల ద్వారా ఔట్ సోర్సింగ్ పద్ధతిలో కండక్టర్, డ్రైవర్లను నియమించడం, ప్రవేట్ బస్సులను తేవడం, గ్యారేజ్ లు మొత్తం ప్రవేటు చేయడం, రిటైర్డ్ అయినా అధికారులను ఖాళీలల్లో నింపడం వంటివి ఈ ఆర్టీసీనీ ప్రవేటు పరం చేయడానికేనని వెంటనే ఔట్ సోర్సింగ్ నియమాకాలు ఆపాలని లేని యెడల మళ్ళీ సమ్మె బాట పడుతామని హెచ్చరిన్నారు ..ఆర్టీసీ యాజమాన్యం కవ్వింపు చర్యలు విడనాడాలని,మొన్నటి సమ్మె కేవలం వాయిద మాత్రమేనని విరమణ కాదని గుర్తు చేస్తున్నా, జూన్ 2 తేదీ వరకు ప్రభుత్వం రితిది కి ఇచ్చిన హామీలు అమలు చేయని పక్షంలో మళ్ళీ సమ్మె వైపు వెళ్తామని, దీనికి పూర్తి బాధ్యత ఆర్టీసీ యాజమాన్యం వహించాల్సి వొస్తుందని తెలియజేస్తున్నాము అని జాక్ చైర్మన్ ఈదురు వెంకన్న ఒక ప్రకటన తెలియజేశారు.

# హన్మకొండ వార్త

## రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించాలి!!

### పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు చేపట్టాలి!!

### వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా చూడండి !!

### సంబంధిత పారిశుధ్య అధికారులకు ప్రజల విన్నపం

(పరకాల ప్రభాత వార్త)
పరకాల పురపాలక సంఘం పరిధిలో చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయి. గత కొద్ది రోజులుగా ఈ చెత్తను తొలగించకపోవడంతో స్థానికంగా దుర్గంధపూరిత వాసనలు వెదజల్లుతున్నాయి. అంతేగాక ఈ చెత్త మూలంగా ఈగలు, దోమలు వృద్ది చెంది స్థానికులు పలు రోగాల బారినపడే అవకాశం కూడా ఉంది. ఇదే తరహాలో అనేక ప్రాంతాల్లో పారిశుధ్యం లోపించడం మూలంగా స్థానిక ప్రజలు చాలా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్తను తరలించడంలో జాప్యం మూలంగా ప్రజలు పలు అంటు రోగాల బారిన పడే అవకాశం ఉంది.



మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డు ల్లో రోడ్లపక్కనే చెత్త కుప్పలు కుప్పలుగా పేరుకుపోయినప్పటికీ చెత్తనుతొలగించడంలో సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యం వహిస్తున్నారు. అసలే వర్షాకాలంలో వర్షాల మూలంగా పరిసర ప్రాంతాలన్నీ అపరిశుభ్రంగా తయారవడంతో పాటు స్థానికంగా ఉండే గుంతల్లో నిలిచి ఉన్న వర్షపు నీటి వల్ల ఈగలు,దోమలు వృద్ధిచెందుతాయి. దీనికితోడు చెత్తను సకాలంలో తొలగించకపోవడంతో తీవ్రమైన దుర్వాసనలు వెదజల్లడంతో పాటు, వర్షకాలంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదముంది. అందుకు ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్కడకూడా చెత్త పేరుకుపోకుండా ఏరోజు కారోజు చెత్తను తొలగించి, ప్రజలకు అంటు రోగాలు ప్రబలకుండా సంబంధిత అధికారులు తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పలువురు స్థానికులు కోరారు. ముఖ్యంగా ప్రజలు కూడా పరిసరాల పరిశుభ్రత పాటించాలి, పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తుంచుకోవాలి. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ఈ విషయంపై ఉన్నతాధికారులు కూడా స్పందించి తగు చర్యలు చేపట్టాల్సిన అవసరం

## మున్సిపల్ సిబ్బందికి బట్టల పంపిణీ..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:
కష్టించి పనిచేసిన ప్రతి వ్యక్తి భగవంతుడు ఏదో ఒక రూపంలో సహాయం చేస్తుంటాడు అన్నది నానుడి. అక్షరాల ఇక్కడ అదే జరిగింది. నిత్యం పట్టణాన్ని సుందరకరీకరణగా తీర్చిదిద్దే మున్సిపల్ కార్మికులకు ఒక ప్రముఖ సామిల్ వ్యాపారి తన కుమారుని పెళ్లి సందర్భంగా మున్సిపల్ కార్మికులు సుమారు 150మందికి విందు భోజనంతో పాటు నూతన వస్త్రాలను బహుకరించి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులు అంటే అందరికి చులకనగా చూస్తుంటారు. అలాంటిది. ఒక ప్రముఖ సామిల్ వ్యాపారి రావుల ప్రభాకర్ శ్రీమతి దంపతుల కుమారుని వివాహానికి మున్సిపల్



కార్మికులకు ఆహ్వానం పంపి, వారిని సొంత కుటుంబ సభ్యులుగా భావించి తన కుమారుని వివాహం అనంతరం కుటుంబ సమేతంగా వచ్చిన మున్సిపల్ కార్మికులకు పురుషులు, మహిళలకు నూతన వస్త్రాలు అందజేసారు.

## నేడు రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు

### ఎంపీడీవో గార్ల జోవహార్ రెడ్డి

*గోవిందరావుపేట(ప్రభాతవార్త*



గోవిందరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు సోమవారం, మంగళవారం నాడు రాజీవ్ యువ వికాసం పథకంలో, దరఖాస్తు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గార్ల జోవహార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గార్ల జోవహార్ రెడ్డి మాట్లాడుతూ, సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఎస్సి, లబ్ధిదారులకు జాయింట్ స్క్రీనింగ్ ఉంటుందన్నారు, ఎస్టీ లబ్ధిదారులకు 12 గంటల నుంచి రెండు గంటల వరకు జాయింట్ స్క్రీనింగ్ నిర్వహించబడుతుందని , బిసి, లబ్ధిదారులకు రెండు గంటల 30 నిమిషాల నుంచి నాలుగు గంటల వరకు జాయింట్ స్క్రీనింగ్ ఉంటుందని వివరించారు. మైనారిటీ, ఇబిసి, మరియు ఇడబ్ల్యూఎస్, ముస్లిం క్రిస్టియన్స్, లబ్ధిదారులకు నాలుగు గంటల నుంచి 5 గంటల వరకు జాయింట్ స్క్రీనింగ్ ఉంటుందని ఆయన తెలిపారు. సోమవారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఖాతా లుకలిగిన గోవిందరావుపేట రంగాపూర్, ముత్తాపూర్, రాఘవపట్నం, మోట్లగూడెం, మచ్చాపూర్, సోమల గడ్డ, భూసాపూర్, చల్వాయి, గ్రామాలకు చెందిన దరఖాస్తుదారుల దరఖాస్తు చేసుకున్న వారికి జాయింట్ స్క్రీనింగ్ ఉంటుందని అన్నారు. అదేవిధంగా మంగళవారం నాడు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ లలో ఖాతాదారులు, పసర, పాపయ్యపల్లి, లక్ష్మీ ్రపూర్, రాంనగర్, లక్నవరం,కర్లపల్లి గాంధీనగర్, బాలాజీ నగర్, కోటగడ్డ, గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, బ్యాంక్ వారితో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపికచేయడం జరుగుతుందిని ఎంపిడిఓ గార్ల జవహార్ రెడ్డి తెలిపారు.

## అకాలవర్షానికి తడిసిన తునికాకు కళ్లాలు,,,!!

### రెండురోజులుగా కురుస్తున్న వర్షాలు

### తలపట్టుకున్న తునికాకు కాంట్రాక్టర్లు.

### అకాలవర్షాలకు అతలా కుతల మైన ఏజెన్సీఫారెస్టు

### అదికారులు కళ్లాలపర శీలన ఏదీ?

*తాడ్వాయి(ప్రభాతవార్తమే 24*

అకాల వర్షాలకు అపారంగా నష్టం వాటిల్లిందా అంటె అవును అనేవిదంగా వర్షం అంతపనిచేసింది. అకాలవర్షానికి తునికాకు కళ్లాలు తడిసి ముద్దయినాయి. రెండురోజులుగా అకాలవర్షాలు కురుస్తున్నాయి..తాడ్వాయి మేడారం, బీరెల్లి, నార్లాపురం, ఏరియాల్లో సేకరించి తునికాకు కళ్లాల్లో ఆరబెట్టారు ఉన్నట్టుండి వర్షాలు కురవడంతొ వర్షంనీరంతా తునికాకు కళ్లాలోకి చేరింది. కట్టలన్ని నీళ్ళపాలయ్యాయి. తాడ్వాయిలొ ఎండి కట్టలన్ని తడిసిముద్దయినాయి, ఎడతెరిపి లేనివర్షాలు కురుస్తున్నాయి. బంగాళఖాతంలో లేచిన అల్పపీడనం వలన వర్షాలు కురుస్తున్నాయి మండలకేంద్రం, ఇందిరానగరం, ఎస్టీకాలనీ, నర్సింజాపురం, మేడారం నార్లాపురం గ్రామాలలోని తునికాకు కళ్లాలు తడిసి ఆకంతాపాడయింది. ఈ ఎన్నడులేనివిదంగా ఈసారి అకాలవర్షాలు దెబ్బకొట్టాయంటున్నారు ..ఫారెస్టు అధికారుల కళ్లాల పర శీలన ఏది?!!!!!!!!!తునికాకు కళ్లాలను ఫారెస్టు అధికారులు పీరిశిలించాలె కాని ఏది ఇప్పటిదాక కనుపించడం లేదనే ఆరోపనలుఫస్తున్నాయి. ప్రభుత్వం అటవీశాఖ ద్వార కొనుగోలు చేస్తున్న తునికాకు లేతాకు తెస్తున్నరా,? ఆకు ఏవిదంగా ఉంది. వర్షానికి తడిస్తె ఆకునలుపోస్తది ఈవిషయాలు తెల్సుకుని కళ్లెదార్లతొ ఆకు మెరుగు పడేందుకు పనులు చేయించాల్సి ఉంటుంది. మండల వ్యాప్తంగా ఏకళ్లాన్ని పడవ కూడఫారెస్టు అధికారులు చూడటం లేదంటున్నారు. ఉన్నావ అంటె ఉన్నాను. పోయావ అంటె పోయాను అనే చందంగా ఫారెస్టు అధికారులు ఉన్నారనె ఆరోపనలు వస్తున్నాయి.



## ప్రవీణ్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్. ఆర్థిక సహాయం అందజేత

*మంగపేట మే25, ప్రభాత వార్త.*



రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య ఆదేశాల మేరకు జిల్లా యూత్ అధ్యక్షులు ఇస్సార్ ఖాన్ సహకారం తో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్ ఆర్థిక సహాయం అందించారు.రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు ఆదివారం మంగపేట మండలం లోని తిమ్మంపేట గ్రామానికి చెందిన బోడ ప్రవీణ్ తండ్రి అయిన బోడ ఎర్ర సమ్మయ్య కొన్ని రోజుల క్రితం అనరోగ్యంతో మరణించడం వలన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సూర్య చొరవతో ఎడ్ల నరేష్ వారి కుటుంబానికి 25కేజీల బియ్యం కొంత ఆర్థిక సాయం అందజేశారు .ఈకార్యక్రమం మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం. భానుచంధర్ ఉపా అధ్యక్షులు కుర్సం. రమేష్ ఎన్ ఎస్ యూ ఐ మండల అధ్యక్షులు బోడ. జయరాజు , మండల అధ్యక్షులు పూల్లూరి. తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు పసరకాని. నాగార్జున మద్దెల. ప్రవీణ్ కాస్పా. ముకుందాం బూర్గుల. సతీష్ గద్దల. సాయి బిల్ పాటి. నరేష్ మూగల చంటి, బందు. రాము, గద్దల. కబ్బాక. లక్ష్మణ్ మురళి,మరియు సీనయర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ములుగులో ముదిరాజుల భారీ ర్యాలీఘట్టమ్మను దర్శించుకున్న మెపా రాష్ట్ర నాయకులు

*ములుగు, మే 25, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలోని ప్రేమ నగర్ సమీపంలో గల ఘట్టమ్మ తల్లిని మెప రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కొత్తగట్టు శ్రీనివాస్ దర్శించుకున్నారు. జిల్లాలోని వెంకటాపూర్ మండల కేంద్రంలో మెప ములుగు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముదిరాజ్ సింహ గర్జనకు ఆయన తో పాటు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజు కుమారుడు కాసాని వీరేష్, మేప రాష్ట్ర నాయకులు మొగిలి సమావేశానికి హాజరవుతున్న నేపథ్యంలో ములుగు జిల్లా కేంద్రాల్లోనీ ఘట్టమ్మ దేవాలయం వద్ద ముదిరాజులు ఘనంగా స్వాగతం పలికారు. గట్టమ్మ వద్ద నుండి ములుగు పట్టణం మీదగా వెంకటాపూర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజు నాయకులు గొడుగు శీనన్న, కోల్ల వెంకన్న, డాక్టర్ సంతోష్, కలాలి అనిల్, ఎంబటి సదన్న, మెప నాయకులు మధుసూదన్, కొండబోయిన దిలీప్ పాల్గొన్నారు.

## అతివేగంతో డీసీఎం బోల్తా

### 8పశువులు మృతి

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*



ఏజెన్సీలో పశువుల అక్రమ రవాణాకు అడ్డు అదుపు లేకుండా పోతుంది.ధనార్జనే ధేయంగా పశువుల అక్రమ వ్యాపారం కొనసాగుతోంది.పలుమార్లు పోలీసులకు పట్టుబడ్డ పశువుల అక్రమ వ్యాపారుల బుద్ధి మారడం లేదు.పశువుల అక్రమ రవాణా చేస్తున్న డీసీఎం బోల్తా కొట్టిన సంఘటన శనివారం రాత్రి రాచపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.గ్రామస్థులు తెలిపిన వివరాలు..చర్ల నుండి హైద్రాబాద్ కు పశువుల అక్రమ రవాణా చేస్తున్న డీసీఎం వాహనము బోల్తా పడడంతో 8 పశువులు మృతి చెందాయని స్థానికులు తెలిపారు.మరికొన్ని పశువులు తీవ్ర గాయాలుఅయినట్లు తెలుస్తుంది.వాహన డ్రైవర్ పరారు కావడంతో స్థానికులుసమాచారం. పోలీస్ లకు తెలిపినట్లు తెలుస్తుంది.పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసునమోదు చేసి సమగ్ర విచారణ చేయనున్నట్లు సమాచారం.

# ములుగు వార్త

## టిఎంఓఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరిగా కొమురవెల్లి సతీష్ కుమార్

*ములుగు, మే 26, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా టీఎంవోఏ అధ్యక్షులు కొమురవెల్లి సతీష్ కుమార్ తను అధ్యక్షులుగా ఎన్నికైన నాటి నుండి ములుగు జిల్లాలోని మేసేవ సెంటర్ల సమస్యల గురించి అందరిని సమావేశ పరుస్తు వారి వారి సమస్యలను తెలుసుకుంటు, తనతో సాధ్యపడె సమస్యలను పరిష్కరించి , సాధ్యపడని సమస్యలను రాష్ట్ర కమిటికి తెలియపరుస్తు , పరిష్కరించాలని కోరుతు కార్యచరణ ప్రణాళికను రూపొందించె వారు . ఇలాంటి తరుణంలో రాష్ట్ర కమిటీ తనను గుర్తించి టిఎంఓఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎన్నిక చేశారు. ఎన్నికైనందున టీఎంవోఏ రాష్ట్ర అధ్యక్షులు భక్తుల జీవన్ ప్రసాద్ మరియు జనరల్ సెక్రటరీ కొత్త కిరణ్ కుమార్ శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తోటి మీసేవ మిత్రులు రంజిత్ , సంపత్ , కుమార్ , రాజు తదితరులు పాల్గొన్నారు.

## మేడారం రైతుల ఆశలు కొల్లగొ ట్టిన అకాలవర్షం,,,!!

### ఆరబోసిదాన్యం, కోసిన వరి మెదలు నీటిపాలాయె

### అగ్రికల్చరల్ అదికారులు, రెవి న్యు అదికారులే అదుకోవాలె,

### మేడారం పరిదిగ్రామాలరైతుల విజ్ఞప్తి,

*తాడ్వాయి ప్రభాతవార్త మే 25*



మేడారం రైతుల అశలను అకాలవర్షం కొల్లగొట్టిందని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మండలంలొ గడచిన కొద్దిరోజులుగా అకాలవర్షం కురిసింది . మేడారం రెడ్డిగూడెం ఈసరిది గ్రామాలలొ రబీదాన్యం, మెదలు పోలాల్లో నుంచి రోడ్లపై ఆరబోసెను ఉన్నట్టుండి రెండురోజులుగా అకాలవర్షాలు కురుస్తున్నాయి. రోడ్డుపైపోసిన దాన్యమంతా వర్షం వరదకు తడిసికొట్టుకు పోయింది. మరికొందరు రైతులు వరికోసి మెదలను పొలంలోని మడుల్లో ఉంచగా వర్షంనీరంతా మడుల్లొ చేరి మడులు తడిశాయి. రైతులు లబొ,దిబొ అంటున్నారు. రైతు పెద్దమనిషి జాలపు అనంతరెడ్డి విలెకర్లతొ మాట్లాడుతు రైతులు ఆరుగాలం కష్టపడిన వరి పంట చేతికందగా దాన్యాన్ని రోడ్లపై ఆరబోశాము, మరికొందరు వరికోసి మడుల్లొ ఆరబెట్టారన్నారు రాత్రిపూట ఉన్నట్టుండి అకాలవర్షం మొదలై కుండపోతగా కుర్సిందన్నారు వరదతాకిడికి రోడ్డుపై ఆరబోసిన దాన్యం కొట్టుకుపోయిందన్నారు. పోలాల్లొ ఉన్నవరిమడులు వర్షంనీల్లలొ తడిసి తేలాయన్నారు. వేలాదిరూపాయలు పెట్టుబడిపెట్టి వరిని సాగుచేయగ చేతికందిన దాన్యం అకాలవర్షానికి తడిసిందన్నారు. అగ్రికల్చర్ అదికారులు, గాని రెవిన్యూ అదికారులు, తహశీల్దార్ మేడారాన్ని సందర్సించి పరశీలించాలని కోరారు. ప్రభుత్వం ఆదుకునేవిదంగా అదికారులు కృషిచేయాలని తెలిపారు. రైతులు గోలుకొలేని విదంగా మేడారం పరిదిగ్రామాల రైతుల పరిస్తిథి ఉందన్నారు మేడారం, రెడ్డిగూడెం, కొత్తూరు, ఊరట్టం, కన్నెపెల్లి ఈగ్రామాల రైతులుకూడ తమ ఆవేదనను వ్యక్తం చేశారు జంగాహన్మంతరెడ్డి బాపురెడ్డి, వెంకట్రాంరెడ్డి, చెర్ప అనిల్, గొంది శ్రీదర్, రవీందర్, గజ్జలనర్సయ్య, వసంతరావు పీరిలవెంకటేశ్వర్లు, ముఁవెందర్ కొక్కెర వెంకటేశ్వర్లు, సురేందర్, ఈవిదంగా రైతులు అధికారులను కోరారు. న్యు అదికారులే అదుకోవాలె,మేడారం పరిదిగ్రామాలరైతుల విజ్ఞప్తి,చేస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం

**ఈ దోపిడీ ఉన్నంతకాలం**

**ఎర్రజెండా సజీవంగానే ఉంటుంది**

**ఎర్రజెండాతో పెట్టుకుంటే**

**కాలగర్భంలో కలిసి పోతారు**

**గబ్బెట గోపాల్ రెడ్డి స్థూపం**

**ఆవిష్కరణ సభలో సిపిఎం రాష్ట్ర**

**కార్యదర్శి జాన్ వెస్లీ**

బచ్చన్నపేట, మే25,ప్రభాతవార్త

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ గంగసాని (గొబ్బెట) గోపాల్ రెడ్డి స్మారక స్తూపం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరిగింది అట్టి స్థూప ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జగ్గుల జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై గంగసాని గోపాల్ రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ నగర్ చౌరస్తా నుండి బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి గాంధీ సెంటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు గోపాల్ నగర్ శాఖ కార్యదర్శి పర్వతం నరసింహులు అధ్యక్షతన వహించగా ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ నాడు సాగిన తెలంగాణ



రైతంగ సాయుధ పోరాటంలో గబడ గోపాల్ రెడ్డి కీలక భూమిక పోషించి ఎర్రజెండా నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల భూములు గుండి పది లక్షల ఎకరాల భూమిని అంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. గబిడ గోపాల్ రెడ్డి ఆంధ్రమసభలో సభ్యునిగా ఉండి ఈ బచ్చన్నపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాలు సాగు భూములు పంచి పెట్టిన గొప్ప మహానేత గోపాల్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గానికి మొట్టమొదటి శాసనసభ్యులుగా ఎన్నికై జనగామ ప్రాంత ప్రజలకు తినలేని సేవలు అందించినటువంటి గొప్ప జాగ సీలి గోపాల్ రెడ్డి అన్నారు. ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎర్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసమే ఇలాంటి స్తూపాలు నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ ఆపరేషన్ కగార్ పేరుతో అడవి సంపదను బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు కట్టబెట్టి ప్రయత్నంలో ఆదివాసులపై అకారణంగా కాల్పులు జరుపుతూ ఎన్కౌంటర్ పేరుతో గిరిజనులపై ఆదివాసులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఆదివాసుల భూములను రక్షి ంచాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు ఇర్రి అహల్య బొట్ల శేఖర్ బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్ , జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా జిల్లా నాయకులు గుండె బోయిన రాజు మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి అన్న బోయిన రాజు, తాడెం రాములు, భైరగొని బల రాములు ఎంజ ఎల్లయ్య, మన్నే లక్షి ్మ, కల్పన, రామగళ్ళ అశోక్, కడకంచి బాలరాజ్, గంధ మల్ల మనోహర్, గంధ మల్ల నరసింహ స్వామి, కనకయ్య రవి, బాలరాజు, క్రరే రాములు, అన్నబోయిన శీను, రాజేశ్వరి, పొన్నాల రాజవ్వ, చొక్కామ్ సులోచన తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం వార్త

## కొంపెల్లి లో పిచ్చికుక్క స్వైర విహారం

**పది మంది కుక్కకాటు కు గురి**

**ఇద్దరు చిన్నారులు**

**ఒకరి పరిస్థితి విషమం.**

భూపాలపల్లి రూరల్, మే 25, ప్రభాతవార్త:



పిచ్చికుక్క స్వైర విహారం నిమిషాల వ్యవధిలో పది మంది పై దాడి చేసిన ఘటన భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది.. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో నడుచుకుంటూ వెళ్తున్న మాపై నిమిషాల వ్యవధిలో పిచ్చికుక్క మాపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిందని ఈ దాడిలో ఇద్దరు చిన్నారులు దాసరి అవిలా (9), పసుల జస్వంత్ (15) సహా ఎడ్ల నవీన్, పైడయ్య, మోరే వెంకటయ్య, సరోజన, ఒరుగంటి స్వాతి తీవ్ర కీ తీవ్ర గాయాలయ్యాయి వెంటనే స్థానికులు భూపాలపల్లిలోని వంద పడకల ఆసుపత్రికి తరలించగా వారిలో సరోజన అనే మహిళ పరిస్థితి విషమంగా ఉండడంతో చికిత్స కోసం వరంగల్లోని ఎంజిఎంకు తరలించారు. గతంలో కూడా పిచ్చి కుక్కలతో గ్రామస్తులు గాయపడ్డ పంచాయతీ కార్యదర్శి కి ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని గ్రామస్తులు తెలుపుతున్నారు.

## లక్ష్మీపురం తండా గ్రామ శాఖ అధ్యక్షుడిగా రాములు నాయక్

చిట్యాల, మే 25 ప్రభాతవార్త:



మండలంలోని లక్షీ ్మపురం తండా కాంగ్రెస్ గ్రామ శాఖ ఎన్నికలను మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలశంకర్ గౌడ్, కొత్తపేట మాజీ సర్పంచ్ గజ్జి రవి ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నగవత్ రాములు నాయక్, ప్రధాన కార్యదర్శిగా భానోత్ రాజు నాయక్, ఉపాధ్యక్షుడిగా బానోతు సమ్మయ్య నాయక్, కోశాధికారిగా బానోతు జయపాల్ నాయక్, ప్రచార కార్యదర్శిగా బండి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా భరత్, కృష్ణ నాయక్, సమయ నాయక్, బద్రి నాయక్, గణపతి, అజ్మీరా రతన్ నాయక్ , మహిళా అధ్యక్షురాలుగా నగవ సునీత, ప్రధాన కార్యదర్శిగా భానోత్ కవిత, ఉపాధ్యక్షురాలుగా బానోతు సుమలత, కోశాధికారిగా బండి భద్రమ్మ, ప్రచార కార్యదర్శిగా మేకల సమ్మక్క, కమిటీ సభ్యులుగా అజ్మీర సరిత, నంబూరు లక్షి ్మ, బానోతు రాధా, అరుణ, భారతి, బండి మమత, ఇండ్ల సరిత లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ప్రకాష్ నాయక్, దేవేందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భద్రాద్రి మీసేవ నిర్వాహకుల నూతన కమిటీ ఏర్పాటు

పాల్వంచ టౌన్, మే 25 - ప్రభాతవార్త:

ఈ రోజు పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజ్ లో జరిగిన మీసేవ నిర్వాహకుల ఆత్మీయ సమ్మేళనానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అందరూ మీసేవ నిర్వాహకులు పాల్గొన్నారు .. అందులో భాగంగా భద్రాద్రి జిల్లా తెలంగాణ మీసేవ ఫెడరేషన్ నూతన కమిటీ ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కాగా ఈ కార్యక్రమానికి తెలంగాణ మీసేవ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్ మరియు రాష్ట్ర మీసేవ నాయకులు పాల్గొన్నారు. వీరితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లా మీసేవ నాయకులు కూడా హాజరయ్యారు. తెలంగాణ మీసేవ ఫెడరేషన్ భద్రాద్రి జిల్లా కమిటీ కి ప్రెసిడెంట్ గా శ్రీ కె. నరేష్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ గా భూక్యా రంజిత్ నాయక్ , వెలమ రాజేందర్. జనరల్ సెక్రటరీ గా బెల్లంకొండ రామారావు ట్రెజరర్ గా మీసేవ ప్రసాద్ మరియు మరికొంత మంది నూతన కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## జె.బి.డి సొసైటీ సేవలను విస్తరింప చేద్దాం

**సొసైటీ వ్యవస్థాపకులు సిరికొండ తిరుపతిరావు**

రేగొండ మే 25 ప్రభాత వార్త :





నేల ఆరోగ్యమే మహాబలం, రైతు లేనిదే జీవన మనగడ శూన్యం అని జె బి డి సొసైటీ వ్యవస్థాపకులు సిరికొండ తిరుపతిరావు అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ ఎస్ అగ్రి మాల్ లో రైతు అవగాహన సదస్సు ను ఏర్పాటు చేశారు. .ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సొసైటీ వ్యవస్థాపకులు తిరుపతిరావు హాజరై మాట్లాడారు. నేల ఆరోగ్యమే మహాబలం, నేలను ఆరోగ్యంగా అనునిత్యం కాపాడుకోవాలని అన్నారు. రైతులు వివిధ పంటల కొరకై రసాయనిక ఎరువులు, పురుగు మందులు వాడకం వల్ల నేలల్లో కోట్లాది జీవరాసులను కనుమరుగవుతున్నాయి అని అన్నారు. దీని ద్వారా నేల ఆరోగ్యంగా లేకపోవడం వల్ల సరైనటువంటి దిగుబడి సాధించలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నూతన వ్యవసాయ విధానాన్ని గో ఆధారిత వ్యవసాయాన్ని పద్ధతులను అవలంబించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. జె. బి. డి.సొసైటీవారు రైతు లా వెన్నంటూ ఉంటూ సాంకేతిక సలహాలు సూచనలు అందిస్తూ రైతులు పండించిన పంటలను వివిధ రాష్ట్ర ప్రతినిధుల తో మార్కెట్ సదుపాయం కల్పించే విధంగా అనునిత్యం కృషి చేస్తున్నామని తెలిపారు. రైతు నిత్య వ్యవసాయ శ్రామికుడు రైతు, కుటుంబం సంతోషకరంగా ఉండాలంటే ముందుగా నేల ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు. నేల ఆరోగ్యంగా ఉన్నప్పుడే సరైనటువంటి దిగుబడుల ను సాధించడం కొరకై సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించాలని సూచించారు. ముందుగా నేల ఆరోగ్యాన్ని గుర్తించాలంటే తప్పనిసరిగా భూసార పరీక్షలు నిర్వహించి భూసార పరీక్షల ఫలితాలు ఆధారంగానే ఎరువులు వినియోగించుకోవాలని తెలిపారు. రైతులు గతంలో తాతలు, తండ్రులు అందించినటువంటి నేల మన భవిష్యత్ తరాలకు అలాంటి నేలను అందించలేకపోవడం జరుగుతుందని అన్నారు. కావున రైతులందరూ జె.బి.డి సొసైటీ వేదికగా తయారు చేసుకొని రైతులందరూ సేంద్రియ వ్యవసాయ విధానాలను అవలంబించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గో ఆధారిత వ్యవసాయ రైతులు, ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం సీనియర్ కార్యకర్తలు, క్షేత్ర సిబ్బంది తోటకూర సుజాత, లాంచని రమాదేవి, దేవులపల్లి శ్రీహరి, చాంద్ పాషా, గీత, రాకేష్, దీప, మహేష్. తదితరులు పాల్గొన్నారు.

## బాక్సింగ్ జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించిన యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, మే 25 - ప్రభాతవార్త:

కొత్తగూడెం మంచిర్యాలలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో సీనియర్ బాక్సర్,కోచ్ దుర్గేష్ శిక్షణలో జూనియర్ బాలికల విభాగంలో గోల్డ్ మెడల్ సాదించి,జూన్ నెల 4,5,6,7వ తేదీలో జరిగే జాతీయ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన పి.కావ్య,సిల్వర్ మెడల్ సాదించిన సుప్రియ లను జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అభినందించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఆధునిక,పోటీ సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో పోటీ పడటం అభినందనీయమన్నారు. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన వారు జాతీయ స్థాయిలో కూడా రాణించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావాలని తద్వారా రాష్ట్రానికి,దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.

## ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష

**- పరిశీలించిన జిల్లా కలెక్టర్**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, మే 25 - ప్రభాతవార్త:

ప్రశాంతంగా గ్రామ పాలన అధికారుల నియామక పరీక్ష ఆదివారం కొత్తగూడెంలో ప్రశాంతంగా జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కొత్తగూడెం పోస్టాఫీస్ సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. మొత్తం 177 మంది కి 160 మంది మాజీ విఆర్ఏలు వీఆర్వోలు, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లు పరీక్ష హాజరై పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. అభ్యర్థుల సౌకర్యార్థం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మెడికల్ సిబ్బంది విధులు నిర్వహించారు.



## పార్టీని పరుగులు పెట్టించే వారికే

### సమన్వయం చేసే వారికే అధ్యక్ష పగ్గాలు

### చెట్టుపల్లికా. వెంకట్‌రెడ్డికా?

### పార్టీకి పని చేసిన వారికే సీతక్క అభయం

### అధికార పార్టీ కావడంతో జోరుగా పైరవీలు

### మంగపేట మండలంలో 15మంది ఆశావాహులు

*మంగపేట మే25, ప్రభాతవార్త*




మంగ పేట మండలంలో కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుల ఎంపిక రసవత్తరంగా మారింది. ఇప్పటికే 15మంది మండల అధ్యక్షుల కోసం దరఖా స్తు చేసుకున్నారు. ఎవరికి వారే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అయితే పార్టీకి పని చేసిన వారికి, పార్టీ విధేయులకే, ప్రతి పక్షాలను దీటుగా ఎదుర్కొనే వారికి మంగపేట అధ్యక్ష పగ్గాలు అప్పగించాలని అధిష్టానం భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటి వరకు అధ్యక్షులుగా పని చేసిన జయరాంరెడ్డి నిరంతరంగా 11సంవత్సరాలకు పైగా పని చేశారు. ఆయనకు అవకాశాలు లేనట్లు సమాచారం. ఏఅధ్యక్షుడైనా 3లేదా 5సంవత్సరాలు పని చేసే విదంగా పార్టీ నిర్ణయం ఉంటుంది అయితే ఆయన సుదీర్గంగా పార్టీని కష్ట కాలంలో పార్టీని నడిపించారు. అయితే పార్టీకి కొత్త రక్తాన్ని ఎక్కించాలని చూస్తున్నారు. గత 2సంవత్సరాలుగా మండలానికి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ముగ్గురు ఉన్నారు. చెట్టుపల్లి వెంకటేశ్వర్లుకి కాంగ్రేస్ పార్టీలో అపార అనుభవం ఉంది. పార్టీలో పని చేస్తున్నారు. గతంలోనే మంత్రి సీతక్క ఎవరు కష్టపడి పని చేసి పార్టీకి మంచి పేరు తెస్తారో వారికే అధ్యక్ష పదవి ఇస్తామని సీతక్క హామీ ఇచ్చారు. సీతక్క హామీ నిలబెట్టు కుంటారా లేక మరొకరికి అవకాశం ఇస్తారా అనేది వేచి చూడాల్సి ఉంది. మంగపేట మండలంలోని కోమటిపల్లి గ్రామానికి చెందిన మసిరెడ్డి వెంకట్‌రెడ్డి అనేక సంవత్సరాలుగా పార్టీకి విధేయులుగా ఉంటూ పార్టీని కష్టకాలంలో అండగా ఉన్న సంద్బాలు అనేకం ఉన్నాయి. తన సోంత ఇంటిని పార్టీ కార్యాలయానికి ఇచ్చారు. ఇప్పటి వరకు ఆయన పలానా పదవి కావాలని అడిగిన సందర్భం లేదు. అయితే ఈసారి పార్టీ అవకాశం ఇచ్చి ఆదేశిస్తే పార్టీని విజయపథంలో నడుపుతానంటున్నారు. ఏపదవి ఇవ్వకున్నా పార్టీకి కష్టపడి పని చేస్తామని పార్టీకి ఏప్పుడూ విధేయులమేనని తెలుపుతున్నారు వెంకట్‌రెడ్డి. వీరు కాకుండా మరో కొంత మంది అధ్యక్ష పదవి రేసులో ఉన్నారు. మండల అధ్యక్ష పదవి ఎవరిని వరిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

## కొమ్మవరపు కృష్ణయ్యా కు బాలసాహిత్య అవార్డు

*దంతాలపల్లి మే 25 ప్రభాతవార్త*

తెలంగాణ సారస్వత పరిషత్తు హైదరాబాద్ లో ఎనభై రెండవ స్థాపన దినోత్సవం సందర్భంగా శాంతా వసంతా ట్రస్ట్ సౌజన్యం తో డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరం తెలంగాణ సరస్వత పరిషత్తు ప్రాంగణం లో అంగరంగ వైభోగంగా నిర్వహించిన కార్యక్రమం లో ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షతన,పద్మభూషణ్ డా. కె. ఐ. వరప్రసాద రెడ్డి ముఖ్య అతిధిగా, ఈ సందర్భంగా బాలసాహిత్య వికాసం కోసం విశిష్ట సేవలందిస్తున్న బాలసాహితీ వేత్త ఖమ్మం జిల్లా నివాసి, మహబూబాబాద్ జిల్లా దంతాల పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దాట్ల ప్రధానోపాధ్యాయులు కొమ్మవరపు కృష్ణయ్యకు బాలసాహిత్య అవార్డును డాక్టర్ కె. ఐ. వరప్రసాద్ రెడ్డి గారి చేతుల మీదుగా సన్మానం సత్కారం చేయడం జరిగింది.ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ముందు తరం సాహితీ వేత్తలను తయారు చేయడానికి పిల్లలచే కథలు, కవిత్వాలు, పద్యాలు రాయించుడం జరుగుతుందని, తద్వారా పిల్లల్లో దాగి వున్నా సృజనను వెలికి తీసి వారిచే పుస్తకాలు రాయించడం జరిగిందని, అనేక సాహితీ సంస్థలు నిర్వహించిన పోటీలలో నగదు బహుమతులు పొందడం జరిగిందని అన్నారు.



# నేటితో ముగియనున్న సరస్వతి పుష్కరాలు

### అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*



సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్న సందర్భంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. ఆదివారం అన్ని శాఖల అధికారులతో పుష్కరాలు ముగియనున్న చివరిరోజు సోమవారం ఏర్పాట్లు పట్ల అప్రమత్తంగా ఉండాలని వాకి టాకీ ద్వారా ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..26వ తేదీ సోమవారం పుష్కరాలు చివరి రోజు కావడంతో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ నేపథ్యంలో స్నానఘట్టాలు, రహదారులు, పార్కింగ్ స్థలాలు మరియు ఇతర సదుపాయాల వద్ద పూర్తిస్థాయి ఏర్పాట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారు లను ఆదేశించారు.గత 11 రోజులుగా పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబసభ్యులతో కలిసి త్రివేణి సంగమంలో పుష్కర స్నానాలు ఆచరించి, శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారని అన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించిందని, చివరిరోజు అలెర్ట్ గా ఉండాలని తెలిపారు.భద్రత, పారిశుధ్య, ఆరోగ్య సేవల కల్పన కోసం అవసరమైన వసతులన్నీ కల్పించబడినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. చివరి రోజైన రేపు భారీ రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపోకలకు ఎటువంటి అంతరాయం కలగకుండా తగిన ఏర్పాట్లు కొనసాగించాలని ఆయన సూచించారు.భక్తులు జిల్లా యంత్రాంగం క సూచించిన మార్గదర్శకాలను పాటించాలని కోరారు.





# బతకలేని మేదరోళ్లు మిగిలేది కన్నీళ్లు!!

### బతుకుబండిమోయలేని అద్వాన్నంలో కాలం గడిసె,

### తట్టలు ,బుట్టలల్లీ తల్లిదండ్రిపిల్లలను సాదే,

### కాయ కష్టమే కాని కాసులు మిగిలేది లేదు ,

### ఉన్నతచదువులు చదివినా ఉపాది,ఉద్యోగం లేదు,

### అనారోగ్యం బారినపడి తల్లి వైద్యానికి పైసల్లేక కన్నుమూసె

*తాడ్వాయి(ప్రభాతవార్త*



బతకలేని మేదరోళ్ల మిగిలింది కన్నీళ్లే అనేచందంగా ఆ మేదరి కుటుంబం బతుకు బండి నడుస్తుంది, తాడ్వాయి మండలం కాటాపురం శివారు లో మేదరులు కుటుంబం ఒక్కటె ఉంది.పేదవాళ్లైన ఆమెదరి కుటుంబం 150 ఏండ్లకింద బతుకు దెరువుకోసం వచ్చారు అటవీ ఉత్పత్తుల్లో ఒకటైన వెదురు (కంక) ను సమీప అడవుల నుంచి సేకరించేది. చేతుల కష్టంతో ఆవెదురును ముక్కలుగా చేసి బుట్టలు, తట్టలు గుమ్ములు, శాటలు, అల్లితె చేతులకు పొక్కులు పొక్కి చేతులు నొప్పులేక్కేది. అన్నతినలేని విదంగా వాపులొచ్చేది. అయినా ఓర్చుకుని ఊరు ఊరంతా తలపై పెట్టుకుని తిరిగి అమ్ముకునేది, ఇద్దరు ఆడపిల్లలు, ఇద్దరు మగపిల్లలు వాల్లను సాదిసవరించి పెద్దచేసేను. నలుగూరు పిల్లలు కాటాపురంలో ఉన్నటువంటి సర్కారుబడిలోనె పదిపాసై నారు. ఉన్నతచుదవులకు పైసల్లేక నిలిపివేసి మాకు చేదోడు, వాదొడుగా సాయపడమని తల్లిదండ్రి అనేను. ఇద్దరు కూతుళ్ల పెద్దవగా వాల్లకు వివాహం చేసెను, మిగతా ఇద్దరు కుమారులు పెద్దవాడు రోమన్, చిన్నవాడు చిరంజీవి పెద్దవాడికి పెల్లిచేస్తె ఇంటివద్దనె మెదరిపనిచేసి జీవిస్తున్నాడు. చిన్నవాడు మేదరిపనిచేస్తూ ఉన్నతచదువులు చదివి ఉపాద్యాయ ట్రైనింగ్ కూడచేసి ఉద్యోగం కోసం ఎదిరిచూస్తున్నాడు, ..తల్లి అనారోగ్యంతో మృతి,,,! ఖి ఖి మేదరిల్లు ఒక్కటే అయిన ప్పటికి చేతులకష్టంతో కాలంగడుపుతున్నారు ఉన్నట్టుండి, కొద్దిరోజుల కిందట తల్లి లక్షి ్మ అనారోగ్యానికి గురైంది. మెరుగైన వైద్యానికి పైసాలేదు ఏమిచేయలేక తల్లిమృత్తి చెందగ ఇద్దరు చెట్టంతా చేతికెదిగిన కుమారులు ఉన్నప్పటికి పేదరికం వెంటాడింది. ఎవరిని ఆశించలేకపోయారు. తల్లినిపొగొట్టుకున్న కుమారులు, తండ్రి కన్నీరు, మున్నీరుగా విలపించారు. ..ఆదుకునే వారులేక గాలిలో బతుకులాయె,,! ఖిమమ్మల్ని ఆదుకునే వాళ్లలేక గాలిలో బతుకు లాయెను అని ఆమెదరి కుటుంబం కూమారులు ఇద్దరు ఆవేదన వ్యక్తం చేశారు. మా కుటుంబం వలె మా మేదరుల కుటుంబాలు చేతుల కష్టంపైనే బతుకు బండిని లాగుతుండెను అని బసరువెక్కిన గుండెలతొ కన్నీళ్లె మిగిలెను అన్నారు...కంక వెదురు దొరకడం కష్టం,!!!!!!!!!!!అడవిలొ వెదురు కంక దొరకడు కష్టంగా ఉందనీ మేదరి జీవనం కష్టంగా మారింది శనగరపు కులస్తులు ఆ వేదన వ్యక్తం చేస్తున్నారు వెదురుదొరక్క పోవడంతొ పనులు ఆగిపోతున్నాయి. పూటగడవటం ఆష్టంగా ఉంది.గతంలొ విరివిగా దొరికేది. ఇప్పుడు అడవి నుంచి తేనీవ్వడం లేదని వాపోతున్నారు. ఏది ఏమైనప్పటిచి టింబర్ల ద్వారా అమ్మకం చేయ్యాలె లేకపోతె మండలానికి ఒకటి మేదరి కమిటీలను ఏర్పాటు చేయించి వాటిద్వార విక్రయించుటకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





# రాష్ట్ర ప్రభుత్వం కామన్ విద్య విధానాన్ని చేపట్టి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల పై దృష్టి సారించాలి.....

## ధర్మ సమాజ్ పార్టీ నాయకులు బొంకూరి రాజు

ప్రభాత వార్త ఎల్కతుర్తి...

మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో దళిత నాయకులు బొంకురి.రాజు మాట్లాడుతూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పనపై ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కంటే ముందుగా వాటిపై దృష్టి సారించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకుడు బొంకూరి రాజు అన్నారు మన రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతములో ప్రభుత్వ పాఠశాలలు శిథిలా వ్యవస్థలో ఉన్నాయని వర్షాకాలం వస్తే పై కప్పునుండ్డి వర్షం నీరు రావడం పత్రికల్లో టీవీ చానల్లో రావడం గమనిస్తూనే ఉన్నాం వాటితో పాటు తరగతి గదుల్లోకి నీళ్ళు రావడం పురాతనమైన ప్యాన్లు బ్లాక్ బోర్డు విరిగిన తలుపులు విరిగి పోయి ప్రభుత్వ పాఠశాలల్లో .కళాశాలల్లో ఇలాంటి ఉండడం గమనార్హం పెద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేక పెద విద్యార్థులు చదవలేక కార్పో రేటు కళాశాలల్లో డబ్బులు కట్టలేక మధ్యలోనే ఆపేసి



నిరుద్యోగులుగా మిగిలి పోతున్నారని బొంకురి రాజు మీడియా ద్వార వివరించారు విద్యార్థుల సంఖ్య పెంచడం కోసం ప్రభుత్వం తక్షణమే పాఠశాలను కళాశాలల భవనాలను పునరుద్ధరణ చేసి మౌలిక వసతుల కల్పనలో దృష్టి సారించాలని రాజు మీడియాద్వార ప్రభుత్వానికి వివరించారు. టీస్ డబ్ల్యు ఆర్ ఎస్ తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సొసైటీ. (టీస్ డబ్ల్యు ఆర్ ఎస్) లో ఉండే విద్యార్థులు జూన్ మాసంలో నూతన విద్యావిధానం మొదలవుతున్న క్రమములో విద్యుత్ సప్లై కిటికీలు డోర్లు వాష్ రూమ్స్ మొదలైనవి ముందు జాగ్రత్తగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు ప్రిన్స్ పాల్ లు ముందుగా పెండింగ్ పనులపై దృష్టి సారించాలని ఈ సందర్భంగా అన్నారు......

# తెలంగాణ ప్రభుత్వం మెకానిక్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి.

## మెకానిక్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు

వరంగల్ కలెక్టరేట్ మే 25 ప్రభాత వార్త:

టూ వీలర్ మెకానిక్ల కొరకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ టూ వీలర్ మెకానిక్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షుడు తోడేటి బాబు ప్రభుత్వాన్ని కోరారు. టూ వీలర్ మెకానిక్స్ సమస్యల సాధన కొరకు నగరంలోని రంగసాయి పేట లోని గల ఓ ప్రయివేట్ కన్వెన్షన్ హాల్లో ఆదివారం రాష్ట్ర స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, వరం గల్ జిల్లా అధ్యక్షులు యం డి జాఫర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో తోడేటి బాబు మాట్లాడుతూ.. టూ వీలర్ మెకానిక్ లు కనీస ఆదాయం లేక దుర్భర జీవితాలను గడుపుతున్నారన్నారు. మెకానిక్ లు బైక్ రిపేరింగ్ చేసే సమయంలో ఆయిల్, పెట్రోల్, పొగ వలన అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. ఆసుపత్రికి వెళితే కనీసం వైద్య పరీక్షలకు డబ్బులు లేక తీవ్ర ఇబ్బంది లు పడుతున్నారని తెలిపారు. అనారోగ్య సమస్యలతో వృద్ధాప్యంతో అవస్థలు పడుతున్నారని వృద్యాప్య మెకానిక్ లకు ప్రభుత్వం నెలకు పది వేల రూపాయల పింఛన్ అందించి ఆదుకోవాలని కోరారు..అవసరం అయితే ఆటోస్పేర్ పార్ట్స్ పై మరో 3 శాతం పన్నును విధించి వాటిని మెకానిక్ల సంక్షేమం కొరకు వినియోగించ కోవచ్చన్నారు. వరంగల్ అధ్యక్షులు యం డి జాఫర్ మాట్లాడుతూ ప్రభుత్వం కుల వృత్తులకు చేయూతను అందిస్తున్నట్లుగానే టూ వీలర్ మెకానిక్ షాపులకు ఉచితంగా విద్యుత్తు అందించాలన్నారు. పని చేసే ప్రతీ మెకానికకు వేతనాల చట్టం ప్రకారం కనీస వేతనం ఇచ్చేలా చట్టం తీసుకురావాలన్నారు. హైదరాబాద్, వరంగల్ లాంటి నగరాల్లో బైక్ మెకానిక్ పై సాంకేతి నైపుణ్య శిక్షణ సంస్థలు ఏర్పాటు చేసి ఉచితంగా శిక్షణను అందించాలన్నారు. సాంకేతికత ఆధారంగా కంప్యూటర్, "ఏఐ టెక్నాలజీతో బైక్ రిపేరింగ్ చేసే విధంగా మెకానిక్ లను తీర్చి దిద్దాలన్నారు. మెకానిక్ కు సబ్సీడి రుణాలు అందించి ఆర్థికంగా కుదేలైన మెకానిక్ లను ఆదుకోవాలన్నారు. జిల్లా మండల కేంద్రాలలో మెకానిక్ ల కొరకు ఆటోనగర్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో టూ వీలర్స్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర, జిల్లా, మండల స్థాయి కమిటీ బాధ్యులు, మెకానిక్ లు సర్వో ఆయిల్ కంపెనీ ప్రతినిదులు పాల్గొన్నారు.






# తిరంగా.. దేశభక్తి ఉప్పొంగంగా..!!!

## పరకాల లో ర్యాలీ విజయవంతం!!

## కదం తొక్కిన నేతలు, సంఘాలు, యువకులు

పరకాల మే 25 (ప్రభాత వార్త)

పాకిస్తాన్ పై భారత సైనిక దళాలు ఆపరేషన్ సిందూరు ద్వారా సాధించిన నేపథ్యంలో పరకాల లో నిర్వహించిన తిరంగా యాత్రలో అడుగడుగునా దేశభక్తి ఉప్పొంగింది. ఆదివారం తిరంగా అభియాన్ కమిటి, పలు సంఘాలు, పలు పార్టీల ఆధ్వర్యంలో తిరంగా యాత్ర ర్యాలీ విజయవంతం అయ్యింది. పట్టణంలోని పోచమ్మ దేవాలయం నుంచి ర్యాలీ ప్రారంభమయ్యింది. ఈ ర్యాలీలో జాతీయ జెండాను ప్రదర్శిస్తూ ఆయా పార్టీల నేతలు నాయకులు, యువకులు కదం తొక్కారు. మనం సైతం దేశం కోసం అంటూ నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. పట్టణంలో ర్యాలీ దేశభక్తి ఉప్పొంగేలా సాగింది. అనంతరం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తూ మానవ హారం చేపట్టారు. ర్యాలీలో వందే మాతరం, జాతీయ గీతాలను ఆలాపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ విజయవంతంపై హర్షం వ్యక్తం చేశారు. పాకిస్తాన్ తో పోరాడిన భారత సైనికులకు మద్దతు తెలిపారు. భారత సైనిక దళాలకు మనోధైర్యం నింపడం మనందరి బాధ్యత అని అన్నారు. ఆపరేషన్ సిందూర్ తో మన సైనికులు తమ శక్తి ఏపాటితోరుచిచూపించారని, మరోసారి భారత దేశంపై ఎవరైనా కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిన విధంగా దేశ ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నారి శక్తి మనులు వంగర సుమలత, జగతి, దార్న మీనాక్షి , పల్నాటి చలిశ్మప్రీతి ,పల్నాటి హిమాలయ,సంగీత, గండ్ర శ్రీనివాస్,పల్నాటి సతీష్,రమేష్, నాగరాజు, రఘు,డాక్టర్ కాళిప్రసాద్,డాక్టర్ రాజేశ్వరప్రసాద్,డాక్టర్ సంతోష్, డాక్టర్ రజినీకాంత్, జంగేటిసారంగపాణి,సతీష్,శ్రీకాంత్,రమేష్,వీరస్వామి, జయంత్ లాల్,



# వరంగల్ వార్త

## కాజీపేట ఏసీపీ పింగిలి ప్రశాంత్ రెడ్డి నీ మర్యాపూర్వకంగా కలిసిన టీ ఆర్ ఆర్ ఎస్ నేతలు.....

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని తెలంగాణ రైతు రక్షణ సమితినాయకులు ఆదివారం రోజున కాజీపేట ఎ సి పి పింగిలి ప్రశాంత్ రెడ్డి ని ఆదివారం




టీఆర్ఆర్ఎస్(తెలంగాణ రైతు రక్షణ సమితి) జిల్లా నాయకులు హింగే భాస్కర్ ఆధ్వర్యములో తన ఆఫీసులో మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అందించి .. శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి మంచి విజ్ఞానవంతుడు ధైర్య శీలీ.సౌమ్యుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు హింగే భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షులు చౌల రామారావు కమలాపూర్ మండల అధ్యక్షులు నూనె రమేష్ నాయకులు సుకినె సుధాకర్ రావు, అంబీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ వి అహంకారపూరిత వ్యాఖ్యలు!!

**అధికారం లేదనే అక్కసుతోనే..!!**

**నోటికొచ్చినట్టు మాట్లాడితే ఊరుకోం..!!**

**బీఆర్ఎస్ చేసిన విధ్వంసాన్ని..**

**గాడిలో పెడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి..!!**



**ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్**

పరకాల మే 25 (ప్రభాత వార్త)

బీఆర్ఎస్ పార్టీలో లుకలుకలు మొదలయ్యాయని, తాజాగా ఎమ్మెల్సీ కవిత లేఖతోనే బండారం మొత్తం బయటపడిందని, కవిత లేఖ బహిరంగం కావడం జీర్ణించుకోలేక కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని, ఖబడ్దార్ కేటీఆర్ అంటూ... నీ భాషను మార్చుకోకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఎన్ ఎస్ యు ఐ జాతీయ కోఆర్డినేటర్ మార్క అభినయ్ గౌడ్ ఒక ప్రకటనలో హెచ్చరించారు.బీఆర్ఎస్ 10 సంవత్సరాల ఫామ్ హౌస్ పాలనను ప్రజలు తిరస్కరించి కాంగ్రెస్ ప్రజాపాలనకు అధికారాన్ని కట్టబెట్టారని, నష్టాన్నీపూడ్చుకుంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను గాడిలో పెట్టడం ఇష్టంలేక కేటీఆర్ నోటి దురుసు మాటలు చేయడం తగదన్నారు. కవిత చేసిన వ్యాఖ్యలను పక్కన పెట్టేందుకే కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీపై అసంబద్ధ మాటలు మాట్లాడు తున్నాడని, మీ పార్టీని చక్కబెట్టలేక ఇతరులపై బురదచల్లడం మాను కోవాలని పేర్కొన్నారు. కేటీఆర్ కు దమ్ముంటే కవిత చేసిన ఆరోపణలపై స్పందించాలని సూచించారు. కాంగ్రెస్ ఇచ్చిన ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని తెలిపారు.

# జనగామ వార్త

## ప్రశాంతంగా ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

*జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు నాల్గవరోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 1137మంది విద్యార్థులకు గాను 69మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, 1068మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 742మంది విద్యార్థులకు గాను 25మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 717మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. ఆదివారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డెక్ సభ్యులు జనగామ, జఫర్‌గడ్ పరీక్ష కేంద్రాలను సందర్శించారన్నారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామలోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు.

## నేటినుంచి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ

*జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :*

ఈనెల 26నుండి లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభమవుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ పట్టణంలోని స్థానిక సిజెఐటీలో శిక్షణ నిర్వహిస్తున్నట్లు, అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్ లు తప్పనిసరిగా తీసుకరావాలన్నారు.తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థులు జనగామ జిల్లా నుండి మొత్తం 225 మంది దరఖాస్తు చేసుకున్నారని, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు.మొత్తం 50పని దినాల శిక్షణలో భాగంగా ఈ నెల 26వ తేదీ నుండి ఉదయం 8గంటలకు స్థానిక సీజేఐటీ కాలేజ్‌లో శిక్షణ ప్రారంభం అవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.అయితే అభ్యర్థులు శిక్షణ కార్యక్రమానికి తమ ఒరిజినల్ డాక్యుమెంట్‌లతో హాజరు కావాలని, లేనియెడల వారు కట్టిన ఫీజు వృథం అవుతుందన్నారు.

## గిట్టుబాటు ధరలేక పొగాకు కు నిప్పంటించిన రైతులు

*రఘునాథపల్లి, మే 25 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని కూర్చపల్లిలో స్టేషన్గన్పూర్ మండలం రాఘవపుర్ గ్రామానికి చెందిన రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన పొగాకు పంటకు సరియైన గిట్టుబాటు ధర లేక హనుమకొండ–హైదరాబాద్ జాతీయ రహదారిపై రాఘవాపూర్ బస్టాండ్ వద్ద ఆదివారం పొగాకును రోడ్డుపై వేసి ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ పొగాకును తగలబెట్టారు. ఈసందర్భంగా సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పొగాకు రైతులపట్ల వెంటనే స్పందించి పొగాకు రైతులకు క్వింటాల్కు కనీసం 15వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి పొగాకు రైతులను ఆదుకోవాలని సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు కావటి యాదగిరి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి సాదం అశోక్, రాజు, మల్లేష్, నరేష్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.



## శరవేగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

**- దశల వారీగా నగదు జమ**

**- రెండో విడత బిల్లుల మంజూరు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం పేదల సొంతింటి కల ఆశయాన్ని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకొచ్చిందని, దీంతో నిరుపేదలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం శరవేగంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకంలో భాగంగా నిరుపేదలైన అర్హులకే ఇళ్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందుకు అనుగుణంగా ప్రతి మండలంలోని ఒక గ్రామం చొప్పున గత జనవరి 26న ప్రభుత్వం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించిందన్నారు.బేస్మెంట్‌స్థాయి వరకు నిర్మాణం పూర్తయితే లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ స్థాయి దాటిన తర్వాత లక్ష రూపాయలు, స్లాబ్ పూర్తయ్యాక రూ. 2 లక్షలు, మొత్తం పనులు పూర్తయ్యాక మిగిలిన లక్ష రూపాయలతో కలిపి ఇలా మొత్తం రూ. 5 లక్షలను ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తోందన్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని 12మండలాల్లోని ఒక గ్రామాన్ని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి, 716మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించినట్లు తెలిపారు.వారిలో 450మంది లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టగా, స్లాబ్ స్థాయి వరకు పూర్తైన 182 మంది లబ్ధిదారులకు లక్ష చొప్పున నగదు జమ కాగా, ఇటీవల రూఫ్ లెవల్ నిర్మాణం పూర్తి చేసిన 15మంది లబ్ధిదారులకు రూ.లక్ష చొప్పున నగదు జమయ్యాయని తెలిపారు.ఈ మేరకు మొదటి విడతలో ప్రభుత్వం బేస్మెంట్ వరకు పూర్తైన లబ్ధిదారులకు రూ. లక్ష చొప్పున నగదు వారి ఖాతాల్లో జమ చేసిందని, అలాగే ఇప్పుడు రెండో విడతలో భాగంగా గోడల స్థాయి వరకు నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులకి నగదు వారి ఖాతాల్లో జమయ్యాయని, మిగిలిన వారికి కూడా రేపటిలోగా జమ అవుతాయని వెల్లడించారు.

**- చాలా ఆనందంగా ఉంది..: చింతకుంట్ల సరిత (కొత్తపల్లి గ్రామం, లింగాలఘనపురం)**

తనకు పూరి గుడిసె ఉందని, ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లకు దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇంటిని మంజూరు చేసింది. బేస్మెంట్ పూర్తి కాగా రూ. లక్ష ఖాతాలోకి వచ్చాయి, రెండో విడత కింద స్లాబ్ నిర్మాణానికి రూ. లక్ష ఖాతాలో జమైందని పేర్కొంది. ఈ సందర్భంగా నాకు చాలా ఆనందంగా ఉంది.

రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటాం..: మాలోత్ మోహన్ (ఎర్రకుంట తండా, జనగామ మండలం)

మాది గూన పెంకుల ఇల్లు. వర్షాకాలంలో ఎంతో ఇబ్బంది పడేవాళ్లం. అటువంటి మా పాలిట వరంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేసింది. బేస్మెంట్ నిర్మాణంలో రూ. లక్ష నగదు ఖాతాలోకి వచ్చింది. గోడల స్థాయిలో రూ.లక్ష నగదు ఖాతాలో జమ కాగా, అధికారులు వచ్చి ఇంటి చిత్రం తీసుకున్నారు. ఇప్పుడు స్లాబ్ కోసం చెక్కలు కొడుతున్నారు. మాకు ఇళ్లు ఇచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో రుణపడి ఉంటాం.



## ఆపదలో ఆస్పత్రులకు తరలించి ఆదుకునేవారే పైలట్లు..

**- నేడే అంతర్జాతీయ పైలట్‌ల దినోత్సవం**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

ఎక్కడ ఎవరికి ఏ ఆపదొచ్చినా ఫోన్ చేసిన క్షణాల్లోనే కుయ్..కుయ్ మంటూ వచ్చే వాహనం 108 అంబులెన్స్.... మనిషి ప్రాణాలు కాపాడడంలో ఆ వాహనం పాత్ర ఎంత ఉందో, అంతకు రెట్టింపు పాత్ర వాహనం నడిపే పైలట్లది. కొన ఊపిరితో కొట్టుమిట్టాడే వారికి వైద్య సేవలందిస్తూ, మెరుగైన వైద్యం కోసం మెరుపు వేగంతో దవాఖానకు చేర్చడంలో వారికి వారే సాటి. నేడు 26 అంతర్జాతీయ పైలట్ల దినోత్సవంగా వారి సేవలపై ప్రత్యేక కథనం... ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 2005లో మన హైదరాబాద్ లో మొదలైన 108 సర్వీస్‌లో పైలెట్లు (ఎమర్జన్సీ అంబులెన్స్ డ్రైవర్) వారి పాత్ర అత్యంత కీలకం. వీళ్ళు ఇఎంఆర్ఐ నుండి ట్రైనింగ్ పొంది, చాల సంవత్సరాల అనుభవం కలిగి ఉంటారు. వీళ్ళు ఎమర్జెన్సీ సంఘటనలో ఫోన్ వచ్చిన వెంటనే అంబులెన్సును సంఘటన స్థలానికి తీసుకెళ్ళి క్షతగాత్రులను అంబులెన్సులోకి ఎక్కించడంలో, స్థలంలో ప్రథమ చికిత్స అందించడంలో, చాకచక్యంగా వాహనాన్ని హాస్పటల్‌కు చేరుస్తూ మెడికల్ టెక్నీషయన్‌కు తోడ్పాటుగా ఉంటారు, వీరికి ప్రతి ఆరు నెలలకు ఒకసారి శిక్షణ అందిస్తారు. విధి నిర్వహణలో ఎన్నో కష్టలకు తట్టుకొని, చాలీచాలని జీతాలతో సేవలందిస్తూ ఉన్నారు. ఒక్కోసారి భోజనం చేసే టైంలో కాల్‌వస్తే కూడా మధ్యలోనే వెళ్ళిపోవాల్సి వుంటుంది. సరైన వసతులు కూడా లేకుండా పనిచేస్తున్నారు. రిఫెరల్ కేసు వచ్చినపుడు బాధితుని పరిస్థితిని బట్టి ఒక్కసారి వరంగల్, హైదరాబాద్‌కు వెళ్ళాల్సి వచ్చినపుడు, నిర్విరామంగా 8నుండి 10గంటల వాహనం నడపాల్సి వస్తుంది... ఇక జనగామ జిల్లాలో 108అంబులెన్స్ వాహనాలు 12వరకు ఉన్నాయి. ఈ 12 అంబులెన్సులకు 23మంది పైలట్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు సుమారుగా 10వేలకు పైగా కేసులను ఆపదసమయంలో ఆసుపత్రులకు తరలించారు. వీరంతా ఆపదలో ఉన్న వారిని రక్షించే అవకాశం లభించడం తమ అదృష్టంగా భావిస్తుంటారు. విధి నిర్వహణలో ఎవరి సహాయ సహకారాలు ఉన్నా, లేకున్నా తమ పని తాము చేసుకుపోతూ, రోగుల ప్రాణాలు కాపాడడంలో ముఖ్య భూమిక పోషిస్తున్నారు. నేషనల్ పైలట్స్‌డే సందర్భంగా పలువురు పైలట్లను పలుకరించగా, వారి అనుభవం, అభిప్రాయాలను పంచుకున్నారు.

**- సర్వీసులో పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉంది..: ఇ.శ్రీనివాస్ (పైలెట్, పాలకుర్తి)**

2008 సంవత్సరం నుండి 108సర్వీసులో పైలట్ గా నిర్వాహిస్తున్నాను. చాలాపాయిజన్ కేసులలో సకాలంలో ఆసుపత్రికి చేర్చి ప్రాణాలు కాపాడినాము. ఈ సర్వీసులో పనిచేస్తున్నందుకు చాలా సంతృప్తి కలుగుతుంది.

**- ఆశీర్వాదాలు పొందడం గొప్పగా అనిపిస్తుంది..: రాజిరెడ్డి( పైలెట్, లింగాలఘణపురం)**

నేను 2008నుంచి 108లో పనిచేస్తున్నాను. మాకు ఎమర్జెన్సీ టైమ్‌లో కాల్ వచ్చిన వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని వారిని ఆస్పత్రికి తరలించగా, వరి బంధువుల నుంచి పొందే ఆశీర్వాదాలు పొందడం గొప్పగా అనిపిస్తుంది.

**- పైలెట్ల సేవలు అభినందనీయం..: మంద శ్రీనివాస్ ( 108,102 జిల్లా ప్రాజెక్టు మేనేజర్, జనగామ)**

108 ఇఎంఆర్ఐ 2005లో ఎమర్జెన్సీ సర్వీసు ప్రారంభమైంది. అంబులెన్స్ ను నడిపే డ్రైవర్ను ఈ 108సంస్థలో పైలట్గా గౌరవిస్తారు ప్రతి సంవత్సరం మే 26 తారీకు ఉన్న జాతీయ పైలెట్ల దినోత్సవం జరుపుకుంటారు. ఆ రోజు నుంచి ఈరోజు వరకు కొన్ని వేలప్రాణాలు కాపాడగలిగారు మన 108పైలెట్లు. గోల్డెన్ అవర్ కాన్సెప్ట్ తో ఫ్రీ హాస్పిటల్ కేరిచ్చుకుంటూ చాలామంది ప్రాణాలు కాపాడగలిగారు. ఒక కేసు రాగానే వెంటనే 30సెకండ్లలో వేకిల్ స్టార్ట్ చేసుకొని ఆక్సిడెంట్ అయిన ప్రాంతానికి కి వెళ్లి వెంటనే హాస్పిటల్కు తీసుకెళ్లే సమయంలో పైలెట్లు తన దృష్టి మళ్లించకుండా కనురెప్ప సైతం కొట్టకుండా లోపల పేషెంటు ప్రాణాలు కాపాడమే తన లక్ష్యంగా పెట్టుకొని అంబులెన్సును సరియైన సమయంలో హాస్పిటల్ కి తీసుకెళ్లే ప్రాణాలు కాపాడమే తన లక్షయంగా ఎంచుకున్నారు. తను మధ్యాహ్నం భోజనం చేసే టైములో కేసు వస్తే తన భోజనం బాక్స్‌ను పక్కనపెట్టి తీసుకువెళ్తారు ఇలాంటి సర్వీసు ఎక్కడ లేదని, ఇలాంటి సేవలు ఎక్కడ లేవని ఒక 108 సంస్థలు ఉన్నాయని గర్వంగా చెప్పవచ్చు. ఎండనక వాననక చలి అనక ఏ కాలంలో నైనా సరియైన సమయంలో తీసుకెళ్లే ప్రజల ప్రాణాలకు కాపాడడం తమ బాధ్యతగా భావిస్తున్నారు.



# కల్తీ విత్తనాలను అరికట్టాలి

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

రైతులను నట్టేట ముంచే నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణలు అన్నారు. ఆదివారం వారు నర్సంపేట పట్టణ అధ్యక్షుడిగా మిట్టపల్లి అంజయ్యను, ఐక్యవేదిక లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా నీలం శ్రీధర్‌లను, నర్సంపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వాసం సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా ముత్యం సూరయ్య, ఉపాధ్యక్షులుగా రాంచందర్, కోశాధికారిగా వీరస్వామిలను నియమించడం జరిగింది. ఇట్టి సమావేశానికి రాష్ట్ర కమిటి అధ్యక్షులు పంజాల వెంకట్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపతి లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రధానంగా వర్షాకాలం సీజన్లో జూన్, జులైలో పత్తి, వరి, విత్తనాలను తెలంగాణ రైతులు తమ



యొక్క పొలాల్లో విరివిగా నాటుతారని ఇదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా నకిలీ విత్తనదారులు ముఠాలుగా ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో ఏదో ఒక జిల్లాలో పత్తి గింజలు, వరి విత్తనాలను నకిలీవిగా తయారు చేసి విత్తన షాపుల ద్వారా రైతులకు అందిస్తున్నారని వాటిని రైతులు వేలాది రూపాయలు పెట్టి కొనుగోలు చేసి తమ యొక్క పొలాల్లో సాగు చేయడంతో విత్తన దశ నుండి పంట చేత క్రమంలో నాణ్యత లేక దిగుబడి రాక రైతులు లక్షలాది ఎకరాల్లో వేలాది రూపాయలు ఖర్చు చేసి పంట చేతికి వచ్చే సమయానికి పంట దిగుబడి రాక విన షాపులు చుట్టూ తిరిగి అలసిపోతూ ఆరు నెలలు కష్టపడి పెట్టుబడి పెట్టి ఎంతో మంది రైతులు నకిలీ విత్తనాల ద్వారా ఇన్టపోయి నన్ను నష్టం భర్తీ కాకుండా ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఈ విధానం ప్రతి సంవత్సరం జరుగుతుందని, రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు షాపుల్లో తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వం అధికారులచే తనిఖీ చేసి నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ అధికారులచే తనిఖీల ద్వారా ఇప్పించి తెలంగాణ రైతంగాన్ని ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు తౌటు రమేష్, జిల్లా బాధ్యులు సంగెం మహేందర్, నల్లబెల్లి బాధ్యులు ఏరుకొండ సదానందం, నర్సంపేట మండల బాధ్యులు కుర్ర గవర్‌సింగ్, చెన్నారావుపేట బాధితులు జన్మ రవి తదితరులు పాల్గొన్నారు.




## గోక రామస్వామికి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానం

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అమలాపురంలో కోనసీమ చిత్రకళ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన చిత్రకళ మిత్ర అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామికి గవర్నర్ ఎలెక్ట్ వాకర్స్ ఇంటర్నేషనల్ 303,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో ఎంతో సేవను అందిస్తూ చిత్రకళ ప్రదర్శనలో అవార్డు పొందిన నర్సంపేట వాస్తవ్యులు గోక రామస్వామి ప్రతిభను గుర్తించి నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించి అభినందనలు తెలిపారు. చిత్రకళ మిత్ర అవార్డు గ్రహీత గోక రామస్వామి మాట్లాడుతూ నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ సేవలు అభినందనీయమని ప్రశంసిస్తూ, నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ సన్మానం చేయడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుల్లూరి స్వామి గౌడ్, ఫైడయ్య, అహ్మద్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం, కోశాధికారి సంకినేని కృష్ణ, సహాయ కార్యదర్శి పవిత్రన్, పృథ్వీరాజ్, భిక్షపతి, పూల్‌సింగ్, మోహన్, చంద్రమౌళి, అశోక్, ప్రభాకర్, గోక వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గోస పడుతున్న నియోజకవర్గ రైతులు

### పట్టించుకోని అధికారులు

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త



ఈదురు గాలులు వడగండ్ల వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు గోసపడుతున్నారని మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం రైతులను దృష్టిలో పెట్టుకొని అన్ని మండలాల్లో గోదాములను నిర్మిస్తే ప్రస్తుతం అధికారులు వసతులు ఉన్నప్పటికి గోదాములను వినియోగించుకోవడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో ఒక్కో మండలానికి ఐదు వేల మెట్రిక్ టన్నుల గోదాములను మంజూరి చేయించి నిర్మించాడన్నారు. ప్రస్తుతం రైతులు వరి ధాన్యం ఆరబోసి వర్షాలకు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని నియోజకవర్గంలో ప్రైవేటు గోదాములు 60వేల మెట్రిక్ టన్నులు, ఎస్‌డబ్ల్యూసి 20వేల మెట్రిక్ టన్నులు, ప్రభుత్వ గోదాములు 49వేఉల మెట్రిక్ టన్నులు మొత్తంగా లక్ష 29వేల మెట్రిక్ టన్నుల గోదాములు నియోజకవర్గంలో ఉన్నప్పటికి అధికారులు ఇట్టి గోదాములను వినియోగించడంలో విఫలం అయ్యారన్నారు. ఇప్పటికైనా అధికారులు రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన కొనుగోళ్లు చేపట్టి వరి ధాన్యం గోడాములలో నిల్వ చేయాలని కోరారు.

## మన్‌కి భారత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజెపి నాయకులు

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త

122వ మన్‌కి భారత్ కార్యక్రమాన్ని నర్సంపేట బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డా.కంబంపాటి పుల్లారావు తదితర బిజెపి నాయకులు ఆదివారం వీక్షించారు. ఈ కార్యక్రమంలో భారత ప్రధాని 122వ మన్‌కి బాత్‌లో మాట్లాడుతూ సంకల్పానికి సాంకేతిక తోడైతే ఎలాంటి అద్భుతాలు జరుగుతాయో ప్రధాని నిరూపించారు. తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాకు చెందిన మహిళలను డ్రోన్ దీదీలుగా మార్చిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు వారిని ఆత్మనిర్భర్‌గా మార్చివేసింది. దాదాపు 50 ఎకరాల భూమిని స్థానిక మహిళలు డ్రోన్ల సహాయంతో పురుగుమందులు కొట్టడం ద్వారా ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మోది ప్రభుత్వం చేస్తున్న అసలైన మహిళా సాధికారతకు నిదర్శనం ఇదే అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి బాల్నె జగన్, సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, బాను, సదానందం తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

నెక్కొండ, మే 25, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నాగేంద్రమ్మ అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా నెక్కొండ మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తాటిపర్తి నాగేంద్రమ్మ జన్మదిన సందర్భంగా నెక్కొండ పట్టణం వారి నివాసంలో వారిచే గ్రీన్ ఇండియా ఛాలెంజ్ అవార్డు గ్రహీత వన ప్రేమికుడు సమ్మయ్య దానిమ్మ పండ్ల మొక్కను నాటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడుగుతే అన్నం పెట్టేది కన్నతల్లి అన్ని తానై అంగా ఉండేది చెట్టు తల్లి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి చెట్లను పెంచితే అవి మనకు పట్టుకొమ్మలై మంచి వాతావరణం గాలి నీడ ఫలములు అందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వేరోస్ విక్టరీ డే ఉత్సవాలు

పాల్వంచ, మే 25 - ప్రభాతవార్త:

పాల్వంచ పట్టణంలో నీ శ్రీనివాస కాలనీలో గల గుట్టపైన స్వేరోస్ విక్టరీ డే సందర్భంగా స్వేరోస్ జెండాతో పాటు జాతీయ జెండాను ఆదివారం ఎగరవేశారు. స్వేరోస్ రాష్ట్ర అధ్యక్షుడు చిలకబత్తిని వీరయ్య ఆధ్వర్యంలో జెండాను ఎగరవేసి ఆయన మాట్లాడుతూ... మే 25వ తేదీ భారతదేశ చరిత్రలో ముఖ్యమైన ఘట్టం. దళిత బహుజన సమాజం సామాజిక న్యాయ పోరాటంలో ఒక బంగారు ఘట్టం. మాలావత్ పూర్ణ, సాధనపల్లి ఆనంద్ అతి చిన్న వయసులోనే 2014 మే 25 నా ఎవరెస్ట్ ఎక్కిన రోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా స్వేరోస్ విక్టరీ డే జరుపుకుంటాము. అణచవేతకు గురైన సమాజం నుంచి వచ్చిన బాలబాలికలు అసాధాన్ని సుసాధ్యం చేసి గొప్ప సందేశాన్ని ప్రపంచానికి అందించిన రోజు ఈ విక్టరీ డే. డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గారు అత్యంత ప్రతికూల పరిస్థితుల్లో తన సొంత పుసికత్తుతో సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులను అవకాశాలను కల్పించడం ద్వారా వారు ప్రపంచ రికార్డులు సృష్టించగలరని నిరూపించటానికి ఒక సజీవ ఉదాహరణ. ఈ ఘనత వెనుక ప్రవీణ్ కుమార్ గారి దీక్ష సమాజంలో అవకాశ, సమానత్వం కోసం చేసిన పోరాటం ఉంది.

## 14వ వార్డులో సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నర్సంపేట, మే 25, ప్రభాతవార్త



నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట 14వ వార్డులోని వెలదండి సరోజనకి సీఎంఆర్ఎఫ్ చెక్కును మాజీ కౌన్సిలర్ ఎలగంటి విజయ్‌కుమార్, నర్సంపేట నియోజకవర్గ మైనార్టీ కన్వీనర్ ఎండి బాబా, శ్రీరామోజు మురళీ తదితరులు పాల్గొని అందించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

నెక్కొండ, మే 25, ప్రభాతవార్త

ఇటీవల నిరుపేద కుటుంబానికి చెందినటువంటి శిరబోయిన లక్ష్మణ్ చింతచెట్టు పై నుండి ప్రమాదవశాత్తు జారిపడి మరణించాడు. వారికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి బాగా లేనందున దీక్షకుంట గ్రామ వాట్సాప్ గ్రూప్ సభ్యుల సహకారంతో 20వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో పులి సుధాకర్ గౌడ్, అనంతగిరి సూరయ్య, శిరబోయిన యాకాంబరం, చీపురి భాస్కర్, బండారి కుమారస్వామితో కలిసి వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు.



# భూపాలపల్లిలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర

**పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీనగర్ కాలనీలల్లో సాగిన పాదయాత్ర.. భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని ప్రతిజ్ఞ చేయించిన ఎమ్మెల్యే..**

*భూపాలపల్లి, మే 25, ప్రభాతవార్త*




భూపాలపల్లి మున్సిపాలిటీలోని 20, 21, 22 వార్డులు హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీ ౹మనగర్ కాలనీలల్లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో ముఖ్య అతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాపూ, అంబేద్కర్, రాజ్యాంగ పీఠిక చిత్రపటాలకు పూల మాల వేశారు. అనంతరం అక్కడున్న నాయకులతో రాజ్యాంగాన్ని పరిరక్షి ంచుకోవాలని ఎమ్మెల్యే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం యాత్రనుద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష ్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షి గా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షి గా అవమానించారన్నారు. అదేవిధంగా, హనుమాన్ నగర్, శాంతినగర్, లక్ష్మీ ౹మపూర్ కాలనీలల్లో యాత్ర మధ్యలో పలువురు కాలనీవాసులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఆ సమస్యలను పరిష్కరించాలని అక్కడున్న మున్సిపల్ ఏఈ మానస కు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట బట్టు కరుణాకర్, ముంజల రవీందర్, చల్ల రేణుక, నగునూరి రజినీకాంత్, కురిమిళ్ళ శ్రీనివాస్, నోముల నారాయణ, షేక్ ఇజాజ్ పాష పలువురు కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మాజీ కౌన్సిలర్లు, కార్యకర్తలు ఉన్నారు.

# సీనియర్ జర్నలిస్టు



# మునీర్ మృతి పట్ల సంతాపం

*భూపాలపల్లి, మే 25, ప్రభాతవార్త*

సీనియర్ జర్నలిస్టు మునీర్ భౌతికకాయాన్ని వారి నివాసం వద్ద సందర్శించి నివాళులర్పించిన ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ మునీర్ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేశారు. వారితో పాటు సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్లు నరసింహా రెడ్డి, ధర్మపురి , కంపెల్లి సమ్మయ్య, జనరల్ సెక్రటరీ వికాస్ కుమార్ యాదవ్ , వైస్ ప్రెసిడెంట్ కలవెన శ్యామ్ , చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రాంశెట్టి నరేందర్

# ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

*భూపాలపల్లి, మే 25, ప్రభాతవార్త*



భూపాలపల్లి సింగరేణి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఈనెల పదవి విరమణ పొందుతున్న జిఎం సివిల్ సూర్యనారాయణ ను శాలువా కప్పి పూల బొకే ఇచ్చి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం గారు మాట్లాడుతూ సూర్యనారాయణ తో కలిసి పనిచేసిన అనుభవం ఉంది అని, వారు సింగరేణి సంస్థకు 36 సంవత్సరాల పాటు సుదీర్ఘ సర్వీసు అందించడం అభినందనీయమని, తన సేవలు కంపెనీకి అందించి క్లిష్టమైన సమయాలలో సివిల్ ప్రాజెక్టులను ఎంతో నేర్పుతో సమయస్ఫూర్తితో సకాలంలో పూర్తి చేయించి సింగరేణి సంస్థ అభివృద్ధిలో తనదైన ముద్ర వేశారని ఆయన కొనియాడారు. సివిల్ జిఎం సూర్యనారాయణ మాట్లాడుతూ మీరందరూ భూపాలపల్లి ఏరియా కి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందని ఏరియా జిఎం మరియు సివిల్ డిపార్ట్మెంట్ వారు భూపాలపల్లి కాంట్రాక్టర్స్ మరియు ఘనపూర్ మండల కాంట్రాక్టర్స్ నన్ను ఘనంగా సన్మానించడం చాలా ఆనందనియమని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి, కేటీకే వన్ గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, ఏజీఎం జోతి, ఏజీఎం సివిల్ నాగేశ్వరరావు, డీజిఎం సివిల్ రవికుమార్, ఎస్ ఇ బాలరాజు, మరియు భూపాలపల్లి ఏరియా గణపూర్ ఏరియా కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.

# చావు కాదు రేవు చేరుకో...... !!!

**ఆత్మహత్యల నివారణ**

**కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**

*భూపాలపల్లి, మే 25, ప్రభాతవార్త*

జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని!! ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ పిలుపునిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ లో సిఐ నరేష్ కుమార్ తో కలిసి ఆత్మహత్యలపై రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారని అన్నారు. సీఐ నరేష్ మాట్లాడుతూ ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ గత ఇరవై సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఇటీవల పోలీస్ శాఖలో ఆత్మహత్యలు పెరుగుతున్న క్రమంలో గౌరవ రాష్ట్ర డిజిపి డాక్టర్ జితేందర్ ఆదేశాల మేరకు త్వరలో భూపాలపల్లి జిల్లాలో ఆత్మహత్యల నివారణ సదస్సు ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ పరికిపండ్ల అశోక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య మిత్ర ప్రతినిధులు సహజ, శుభ లతో పాటు అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు..







# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*టేకుమట్ల మే 25 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలంలోని గర్మిళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 19992000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టేకుమట్ల అమ్మ గార్డెన్లో ఏర్పాటు చేసుకున్న సమావేశానికి విద్యార్థిని, విద్యార్థులు పాఠాలు నేర్పిన ఆనాటి ఉపాధ్యాయులకు మేళ, తాళాలు, చప్పులతో సభ స్థలానికి ఆహ్వానించి, పుష్పగుచ్చాలు అందజేస్తూ ఘనంగా సభ వేదికపైకి ఆహ్వానించారు. స్నేహితులందరూ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ ఆనందం వ్యక్తం చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువాలు, మెమోరాండంతో ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, లక్ష్మి ౹మ, నరసయ్య, బాబురావు, మహేందర్, గణపతి, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా జేల్ల వెంకటేష్

*టేకుమట్ల మే 25 ప్రభాతవార్త:*



టేకుమట్ల మండలం లోని మందలోరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులుగా జెల్ల వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు. ఎంపీటీసీ పరిధి ఇన్చార్జిలు జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాంపెల్లి వీరేశం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కార్యకర్తలను పటిష్టంగా తయారు చేయడానికి రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్, స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. మందలోరిపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా జెల్లవెంకటేష్, ఉపాధ్యక్షులుగా బండి రాజారాం, ప్రధాన కార్యదర్శిగా బూర్గుల కొమురయ్య, కార్యదర్శిగా సొల్లేటి రాజు, ప్రచార కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా గురుజాల దశరథం రెడ్డి, బండ రమణారెడ్డి, ఇనుగాల రాజు, మారం రమేష్, గాదం సంపత్, దేశెట్టి కుమార్, కట్కూరి నరసింహారెడ్డి, బూర్గుల దేవేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. అనంతరం నూతనముగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ మాట్లాడుతూ. నా ఎన్నికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యకర్తలకు, మండల ఇన్చార్జిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మునీర్ మరణం తెలంగాణ కు తీరని లోటు

*భూపాలపల్లి, మే 25, ప్రభాతవార్త*

సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# మోడీ పాలనను అంతమొందించాలి

## -సిపిఐ(ఎం)జిల్లా

## కార్యదర్శి సాదుల శ్రీనివాస్

*మరిపెడ,మే25,ప్రభాతవార్త:*

నియంత పాలనను కొనసాగిస్తున్న నరేంద్రమోడీ ఈ దేశానికి ప్రమాధకరమని వారి పాలనను అంతమొందించేందుకు నాయకులు సిద్ధంగా ఉండాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మరిపెడ మున్సిపాలిటిలోని కనకదుర్గ ఫంక్షన్ హాల్లో జిల్లా కార్యవర్గ సభ్యులు అలువాల వీరయ్య అధ్యక్షతన ఐదు రోజుల పాటు జరుగనున్న రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. అంతకుముందు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ఆర్ఎస్ఎస్ కనుసైగల్లో దేశప్రజలను రెచ్చగొట్టే విధంగా ఉద్రిక్తత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని ఆరోపించారు. పాకిస్తాన్ యుద్ధం చేయడం హిందువాదులు మోడీ బలపరిచినా చివరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్



చెప్పిన తర్వాతనే మోడీ యుద్ధం ఆపారన్నారు. పహల్గం దేశపౌరులపై దాడిచేసిన ఉగ్రవాదులను పట్టుకోలేకపోయారని దేశం మొత్తం కోడైకూస్తున్నా మోడీ చెప్పుచేతల్లో కొనసాగుతున్న కార్పోరేట్ మీడియా ఎక్కడ కూడా ప్రచారం చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారతదేశంలో పౌరులుగా ఉన్న మావోయిస్టులను వందలాదిమందిని మతమార్చారన్నారు. దేశంలో సమస్యలను పరిష్కరించకుండా, భూపంపిణీ పరిష్కారం కాకుండా, పెట్టుబడిదారి విధానాన్ని వ్యవస్థను పెంచిపోషిస్తూ వారి చెప్పిన విధంగా మోడీ మోకరిల్లుతున్నాడన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల్లో 420హామిలు, ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఇచ్చి నేటికి అమలుచేయకుండా నిధుల కొరత పేరుతో పబ్బంగడుపుతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా హామిలను అమలు చేయాలని లేనియెడల ప్రభుత్వంపై ప్రజాపోరాటాలు తప్పవని హెచ్చరించారు. బిఆర్ఎస్ పార్టీ అక్కతమ్ముడు లేఖ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని అన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉన్న పార్టీలు ప్రజల కోసం పనిచేయాలని వ్యక్తిగత విమర్శలు, కుటుంబ తగాదాలతో రాష్ట్ర రాజకీయాలను భ్రష్టుపట్టించవద్దని హితవుపలికారు. ఈ సభలో సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సూర్నపు సోమయ్య, గునిగంటి రాజన్న, ఆకుల రాజు, కుంట ఉపేందర్, మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, బాణాల రాజన్న, జిన్న లచ్చయ్య, రాజశేఖర్, ఉప్పలయ్య, రమేష్, మమత, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

*బయ్యారం,మే25,ప్రభాతవార్త:*

బయ్యారం మండలంలోని గంధంపల్లి-కొత్తపేట గ్రామంలో సమ్మక్క-సారలమ్మ గుడి ప్రాంగాణంలో ఆదివారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీసమేతంగా హాజరై వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా గుడి పూజారి ఇమ్మడి సురేష్‌స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఎమ్మెల్యే దంపతులుకు నూతన పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం సింగారం-2 కాలనీలో జరుగుతున్న గ్రామదేవత సవార్‌లచ్చమ్మ పండుగకు హాజరై దేవతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను, బయ్యారం సింగిల్‌విండ్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డిని శాలువాతో సత్కరించారు. వారితో పాటు కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఉన్నారు. సింగిల్‌విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, చెరుకుపల్లి నాగమణినర్సయ్య, వేల్పుల శ్రీనివాస్, గోపాల్, చల్లా సురేష్, కారుబోతుల రామ్మూర్తి, కొలిపాక రవి, బానోత్ రాజు, ఉదయ్, భద్రయ్య, సతీష్, రామయ్య, శివ, బాలరాజు, ఉపేందర్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు లైసెన్స్‌డ్ సర్వేయర్లకు శిక్షణ కార్యక్రమం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే25,ప్రభాతవార్త:*



మహబూబాబాద్ జిల్లాలో లైసెన్స్‌డ్ సర్వేయర్లకు నేడు స్థానిక అనంతారం రోడ్డులోని తెలంగాణ మోడల్ స్కూల్ లో నిర్వహించనున్నట్లు ఏడి ఎస్ఎల్ఆర్ ఏ.నర్సింహమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం-2025ను పక్కాగా అమలు చేయడానికి ఇప్పటికే ఎంపికైన జిల్లాలో 390మంది గుర్తింపు పొందిన సర్వేయర్లు నుండి మొదటి విడతగా 203మందికి ఈ నెల 26నుండి జైలై 26వరకు 50రోజుల పాటు ప్రతిరోజు ఉదయం 9గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్నా సమయంలో క్షేత్రపర్యటనలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన సర్వేయర్లు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

# వక్ఫ్‌బోర్డు సవరణ నూతన చట్టాన్ని రద్దు చేయాలి

## -వక్ఫ్ పరిరక్షణ జిల్లా జెఎసి

## కన్వీనర్ మహ్మద్ ఇక్బాల్

*మహబూబాబాద్ టౌన్,మే25,ప్రభాతవార్త:*

వక్ఫ్‌బోర్డు సవరణ నూతన చట్టాన్ని రద్దు చేయాలని మహబూబాబాద్ జిల్లా వక్ఫ్ పరిరక్షణ జెఎసి కన్వీనర్ మహ్మద్ ఇక్బాల్ కోరారు. ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు ఆదివారం స్థానిక మధర్‌థెరిస్సా సెంటర్‌లో పట్టణ ముస్లింలు మానవహారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని ముస్లింలందరు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్న విషయాన్ని కేంద్రప్రభుత్వం గుర్తించాలన్నారు. ఈ చట్టంతో ముస్లిం సమాజానికి ఏ విధంగా మేలు



జరుగదన్నారు. కేంద్రప్రభుత్వం ముస్లింలకు ఎన్ని ఇబ్బందులు కలుగచేసినా ఈ నూతన వక్ఫ్‌బోర్డ్ సవరణ చట్టాన్ని రద్దు చేసేంత వరకు ముస్లింల పోరాటం ఆగదన్నారు. వక్ఫ్‌బోర్డును నిర్వీర్యం చేసి అట్టి ఆస్తులను కార్పోరేట్ సంస్థలకు అప్పగించే కుట్ర దాగిఉందన్నారు. ఇప్పటికైనా మొండి వైఖరి వదిలి వక్ఫ్‌బోర్డు సవరణ నూతన చట్టాన్ని రద్దుచేయాలని కోరారు. మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ మహ్మద్ ఫరీద్, ఈద్గా నదీమ్‌ఖాన్, ముఫ్తి అలంగీర్, మౌలానా సయిద్ అహ్మద్ రిజ్వి, సాజిద్, ఆమాముద్దిన్, రిజ్వాన్, వాహిద్, రహీం, జాకీర్, ఫజల్, అప్సర్, రహీం, ఇస్మాయిల్, అక్రమ్, అస్లం, ఖలీద్, ఉఫ్రాన్, జావేద్, ఆస్కార్, జమ్ము, ఇమ్రాన్, నాజర్, జాకీర్ హుస్సేన్, సాబిర్ హుస్సేన్, ఫయాజ్, అలీ, షరీఫ్, నజీర్, ఇర్ఫాన్, షౌకత్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

## ప్రశాంతంగా గ్రామపాలన అధికారుల పరీక్ష

### -152మందికి 130మంది హాజరు

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

గ్రామపాలన అధికారుల పరీక్ష ఆదివారం ప్రశాంతంగా జరిగింది. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో 152మందికి గాను 130మంది పరీక్ష వ్రాయగా 22మంది గైర్హాజరైయ్యారు. పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సందర్శించి పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కాగా గతంలో రెవెన్యూశాఖలో పనిచేసిన వీఆర్వోలు, వీఆర్ఏలు ఈ పరీక్షను వ్రాశారు.

## ఘనంగా టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలు

*మణుగూరు, ప్రభాతవార్త, మే 25 :*

మణుగూరు పట్టణంలోని రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో మాజీ కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు గురిజాల గోపీ ఆధ్వర్యంలో ఆదివారం టీపీసీసీ అధ్యక్షులు బి.మహేష్‌కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సంఘం నాయకులు నూరుద్దీన్, ఎండీ.షరీఫ్, మాధవ్‌రెడ్డి, పూనెం సరోజా, శ్యామల, రేణుక, సౌజన్య, రమ, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ప్రకటించడం హర్షణీయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే25 :*

రాష్ట్రముఖ్యమంత్రి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ ప్రకటించడం హర్షణీయమని మణుగూరు మండల బీసీ సంక్షేమసంఘం నాయకులు అన్నారు. ఆదివారం స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వానికి, సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్లు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి బుర్రా సోమేశ్వర్‌గౌడ్, మండల అధ్యక్షులు వీరెంకి వెంకట్రావుగౌడ్, నాగారపు సతీష్‌కుమార్, పెనుగొండ సాంబశివరావు, పొదిల వీరబాబు, జీవీ, కుమారస్వామి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పశువులను రోడ్లపై వదిలిపెట్టవద్దు

*మణుగూరు, ప్రభాతవార్త, మే25 :*

పశువులను రోడ్లపై వదిలిపెట్టడం వలన ప్రమాదాలు జరుగుతున్నాయని, పశువుల యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జాతీయ వినియోగదారుల మానవహక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. స్థానికులకు కుక్కల బెడద తప్పిందనుకుంటే పశువులతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధాన రహదారులపై, నిత్యం సింగరేణి కార్మికులు డ్యూటీలకు వెళ్లే మార్గాల్లో 24గంటలు పశువులు ఉంటున్నాయన్నారు. ఈ పశువులకు యజమానులు ఎవరో కూడా తెలియని పరిస్థితి ఉందని, ద్విచక్రవాహనదారులు పశువులను ఢీకొట్టి తీవ్రంగా గాయపడుతున్నారన్నారు. ఇటీవల ఇద్దరు ద్విచక్ర వాహనదారులపైకి పశువులు దూసుకురావడంతో ఢీకొట్టి తీవ్రంగా గాయపడడంతో ఇద్దరిని మెరుగైన వైద్యచికిత్సల కోసం హైదరాబాద్ తరలించారని, సంబంధిత అధికారులు రోడ్లపై పశువులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.



# తొర్రూరు వార్త

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

తొర్రూరు మే 25 ప్రభాతవార్త



ఒకే పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రెండు దశాబ్దాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. తొర్రూరు కేంద్రం లో సాహితి హైస్కూల్ లో చదువుకున్న 2005 2006 బ్యాచ్ పదవ తరగతి విద్యార్థులు ఆదివారం తొర్రూరు లోని స్థానిక సెయింట్ సావియో స్కూల్లో కలుసుకున్నారు. తాము చదువుకున్న పాఠశాలలో ఒకే వేదికపై కలుసుకోవాలన్న ఆలోచనలతో గత 15 రోజుల నుంచే పూర్వ విద్యార్థులు ప్రణాళిక రూపొందించుకుని సమ్మేళనం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్య బోధించిన ఆనాటి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు చిన్ననాటి జ్ఞాపకాలను ఒకరికి ఒకరు నెమరు వేసుకుని ఆనందాన్ని వ్యక్తం చేశారు. ప్రస్తుతం వివిధ హోదాల్లో ఉన్నటువంటి వారు తోటి స్నేహితులకు మంచి చెడు అన్నిట్లో ముందంజలో ఉండేలా స్నేహభావాన్ని చాటాలని నిర్ణయించుకున్నారు. ఉపాధ్యాయులు జినుగ సురేందర్ రెడ్డి కాంతాల శ్యాంసుందర్ రెడ్డి గీతా చార్యులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## వక్ఫ్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా ముస్లింల ర్యాలీ

తొర్రూరు మే 25 ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు బిల్లును నిరసిస్తూ ఆదివారం పట్టణ కేంద్రంలోని స్థానిక గాంధీ చౌరస్తాలో ముస్లింల ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వక్ఫ్ బోర్డ్ కు వ్యతిరేకంగా బిల్లును ప్రవేశపెట్టినందుకు ముస్లిం లా బోర్డు ఆదేశానుసారం మానవహారం నిర్వహించడం జరిగిందని ఈ బిల్లు ముస్లిం సమాజానికి వ్యతిరేకంగా ఉందని ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిల్లుపై పునరాలోచించాలని కోరుతూ వక్ఫ్ బోర్డ్ బిల్లును వెనక్కి తీసుకునేంత వరకు శాంతియుత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు మహమ్మద్ అలీమ్, షేక్ యూసుఫ్, ఖలీల్, గౌస్, సలీం,యాకుబ్ పాషా, అబ్దుల్ రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మునీర్ మరణం తెలంగాణ కు తీరని లోటు

**- సింగరేణి సీఎండీ బలరాం**

కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:



సింగరేణి మాజీ ఉద్యోగి, సీనియర్ జర్నలిస్ట్, తెలంగాణ ఉద్యమ సమయంలో సకలజనుల సమ్మెలో సింగరేణి విభాగానికి కన్వీనర్ గా, పలు సమాజ హిత ఉద్యమాలలో కీలక భూమిక పోషించిన మునీర్ మరణం పాత్రికేయ రంగానికే గాక తెలంగాణ సమాజానికి తీరని లోటని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ పేర్కొన్నారు. మునీర్ పాత్రికేయుడిగా పనిచేస్తూ, కార్మిక పక్షపాతిగా అనేక సింగరేణి కార్మిక సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకొచ్చారని, చివరి వరకు పాత్రికేయులుగానే కొనసాగుతూ అనేక సామాజిక అంశాలను విశ్లేషిస్తూ ప్రజాసేవ చేశారన్నారు. ఆయన అకాల మరణం పట్ల తీవ్ర సంతాపం తెలుపుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ఆర్‌టీఐ కమిషనర్‌కు ఆహ్వానం పలికిన కలెక్టర్

కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:

నూతనంగా ఆర్‌టీఐ కమిషనర్ పదవీ బాధ్యతలు చేపట్టిన పీవీ శ్రీనివాసరావు తొలిసారిగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు విచ్చేశారు. ఈ సందర్భంగా సింగరేణి అతిథి గృహానికి వచ్చిన ఆర్‌టీఐ కమిషనర్‌కు కలెక్టర్ సాదర స్వాగతం పలికారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆయనకు మొక్కను అందజేసి తన అభినందనలు తెలిపారు.

## మునీర్ అకాల మృతి బాధాకరం: కల్లోజీ శ్రీనివాస్, షఫీ

కొత్తగూడెం టౌన్, మే 25 - ప్రభాతవార్త:

సీనియర్ జర్నలిస్ట్ మునీర్ అకాల మృతి పట్ల టీయూడబ్ల్యూజే భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు కల్లోజీ శ్రీనివాస్, ,ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షఫీ లు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సింగరేణి ఉద్యోగిగా, జర్నలిస్టుగా,ఉద్యమకారుడిగా తెలంగాణ సమాజానికి మునీర్ చేసిన సేవలు మరువరానివని తమ సంతాప సందేశంలో పేర్కొన్నారు.సింగరేణి కార్మికుల సంక్షేమానికి, అణగారిన వర్గాల ప్రజల న్యాయమైన హక్కుల సాధనకు ఎన్నో వార్తలు, వ్యాసాలు రాశారని,తెలంగాణ ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించారని వారు వివరించారు.మునీర్ అకాల మృతి జర్నలిస్టు సమాజానికి, సింగరేణి సంస్థకు పూడ్చలేని లోటని కల్లోజీ,,షఫీ చెప్పారు.ఆయన మృతి పట్ల వారు తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## హృద్రోగులకు గొప్ప అవకాశం

**- గుండె వ్యాధులకు కన్సల్టేషన్**

**- స్థానికంగానే ఖమ్మంలో ప్రతి నెల అందుబాటులో**

కొత్తగూడెం, మే 25 - ప్రభాతవార్త:

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడే వారికి ఒక మంచి అవకాశం ఇది. హైదరాబాద్, ఇతర మహానగరాలకు వెళ్లి గుండె సంబంధిత వ్యాధులకు సంబంధించిన పరీక్షలు, చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న ప్రజల కోసం ఇప్పుడు మంచి శుభవార్తను తీసుకొచ్చారు. ఎందుకంటే మనం వెళ్లడం కాదు మన చెంతకే హృదయ వైద్య నిపుణులు వస్తున్నారు. హైదరాబాద్ హైటెక్ సిటీలో ఉన్న యశోద హాస్పిటల్స్‌లో విధులు నిర్వర్తించే వైద్య నిపుణులు డాక్టర్ జితేందర్ జైన్ ఇప్పుడు ఖమ్మంలో ప్రతీ నెల 2, 4వ బుధవారం ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు అందుబాటులో ఉంటారు. ఖమ్మం వైరా రోడ్‌లోని మానస కాంప్లెక్స్ 1వ ఫ్లోర్, పాత బస్టాండ్ దగ్గర ఉన్న కల్యాణ జువెలరీస్ పక్కన ఏర్పాటు చేసిన యశోద మెడికల్ సెంటర్‌లో వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారు. కన్సల్టేషన్‌తో పాటు పుట్టుకతో వచ్చే గుండె జబ్బులు, హార్ట్ ఎటాక్, అధిక రక్తపోటు, గుండె దడ, ఆయాసం, ఇతర అన్ని రకాల గుండె జబ్బులు ఉన్న వారు సంప్రదించవచ్చని తెలిపారు. ఈసీజీ, 2డీ ఎకో, ఇతర గుండెకు సంబంధించిన పరీక్షలు కూడా చేస్తారని చెప్పారు. అపాయింట్‌మెంట్ కోసం 7075152575, 7075703581 నంబర్లకు సంప్రదించాలని సదరు సెంటర్ నిర్వాహకులు సూచించారు.

## రాజ్యాంగం విలువలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి**

దంతాలపల్లి మే 25 ప్రభాతవార్త




కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం రాజ్యాంగ విలువలను నిర్వీర్యం చేస్తూ ఇష్టారాజ్య పాలనకు తెర తీసిందని సిపిఐ మహబూబా జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి ఆదివారం ఆరోపించారు. మతోన్మాదం, కార్పొరేట్ అనుకూల విధానాలతో దేశ సంపదను కొల్లగొడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే భారత ప్రజాస్వామ్యానికి మనుగడ ఉంటుందన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విలేఖ సమస్యలు ఆయన మాట్లాడుతూ మోదీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థల ను ప్రైవేట్ పరం చేస్తూ సామాన్యుల నడ్డి విరుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏక సాయిలు , వెంకటేశ్వర్లు, వెంకటయ్య, రామచంద్రు యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగ,పచ్చిరొట్టె, జనుము విత్తనాలు : ఏఓ యాస్మీన్

నెల్లికుదురు,మే 25, ప్రభాతవార్త



రైతులు వానాకాలం పంటలకు తమతమ వ్యవసాయ భూములను సారవంతం చేసుకొనేందుకు ఉపయోగపడే జీలుగ,పచ్చిరొట్టె, జనుము విత్తనాలను మండలంలోని వివిధ గ్రామాల ప్రభుత్వ ఆమోదిత ఫర్టిలైజర్ షాపుల్లో అందుబాటులో ఉన్నట్లు స్థానిక మండల వ్యవసాయ అధికారి యాస్మీన్ తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... .రైతులకు జీలుగ,పచ్చిరొట్టె,జనుము విత్తనాలను 50% సబ్సిడీతో అందించేందుగాను మండలంలోని ఆలేరు ఆగ్రోస్ సేవాకేంద్రంలో,మండల కేంద్రం నెల్లికుదురు 1,2,3 సేవాకేంద్రాల్లో,పిఏసిఎస్ నెల్లికుదురు, ఎర్రబెల్లిగూడెం, శ్రీరామగిరిలలో అందుబాటులో ఉన్నాయన్నారు.జీలుగ విత్తనాలు 30కేజీల భస్తా ధర 2137.50పైసలు, 40కేజీల జనుమ భస్తాల ధర 2510 రూపాయలు ఉంటుందని కావల్సిన రైతులు తమతమ క్లస్టర్‌కు సంబంధించిన ఏఈఓలు వద్దకు వెళ్ళి పట్టాదారు పాసు పుస్తకం జిరాక్సు,అదార్‌కార్డు జిరాక్సుతో సంప్రదించి అన్లైన్ పర్మీట్ తీసుకుని సబ్సిడీ విత్తనాలను పొందవచ్చునని,ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## లక్ష్మీనర్సింహాస్వామి విగ్రహం ఛోరీ : ఎస్సై రమేష్‌బాబు

నెల్లికుదురు,మే 25, ప్రభాతవార్త



మండలంలోని నర్సింహులగూడెం కొరగుట్ల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయంలో గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డట్లు స్థానిక ఎస్సై చిర్ర రమేష్‌బాబు తెలిపారు.ఆదివారం ఎస్సై విలేకరులతో తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి....మండలంలోని నర్సింహులగూడెం కోరగుట్టపై ఉన్నటువంటి ఆలయంలోని లక్ష్మీనర్సింహాస్వామి వెండి విగ్రహాన్ని శనివారం రాత్రి చోరికి పాల్పడి ఎత్తుకెళ్ళినట్లు తెలిపారు.కాగ సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించామని గుడిలో విగ్రహం చోరిపై ఆలయకమిటీ చైర్మెన్ మద్దినేని ఐలయ్య పిర్యాదు చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ ఎస్సై శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జయ్యారం వాసికి ఈసెట్‌లో రాష్ట్రర్యాంక్

చిన్నగూడూరు,మే 25,ప్రభాతవార్త



ఈసెట్ ఫలితాలు ఆదివారం వెలువడగా చిన్నగూడూ రు మండలం జయ్యారం గ్రామానికి చెందిన తిప్పర్తి లక్ష్మీనారాయణ కుమార్తె తిప్పర్తి భాను 234 రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించింది. తిప్పర్తి భాను పదవ తరగతి వరకు జయ్యారం ప్రభుత్వ పాఠశాలలో చదివి 9.8శాతంతో ప్రతిభ కనబర్చింది. తర్వాత సూర్యాపేటలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో చదువుకొని పాలిటెక్నిక్ పూర్తిచేసింది. ఈ రోజు వెలువడిన ఈసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడంతో గ్రామస్తులు అభినందించారు.

# ప్రగతి పథంలో మహిళా సాధికారత సాధించాలన్నదే ప్రభుత్వ సంకల్పం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

*సంగెం, మే 25, (ప్రభాతవార్త*

ప్రగతి పథంలో మహిళా సాధికారత సాధించాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రోజున హన్మకొండలోని తమ నివాసంలో సంగెం మండల పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ



రాష్ట్ర అభివృద్ధి ప్రగతి పథంలో ప్రతి మహిళా సాధికారత సాధించాలన్న సంకల్పంతోనే మహిళలకు ప్రత్యేక సంక్షేమ సంయుళిత విధానాలతో ప్రగతి వైపు అడుగులు వేసేందుకు నిర్విరామంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా సంక్షేమ పథకాలను దృఢ సంకల్పంతో ప్రతి మహిళా మొక్కవోని శక్తి సామర్ధ్యాలతో సద్వినియోగం చేసుకొని కష్టపడినప్పుడే ప్రభుత్వం గర్వించేలా ప్రతి మహిళా ప్రగతి పథంలో ప్రతిబింబించిలే రాణించినప్పుడే అభివృద్ధి సాధికారతను సాదిస్తారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి పథంలో ప్రతిబింబించేలా వినూత్నమైన పథకాలను రూపొందించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందని ఇందులో రైతులు వ్యాపారవేత్తలు, విద్యార్థులు, మహిళలు, వృద్ధులు, నిరుద్యోగ యువత, ప్రతి ఒక్క నిరుపేద కుటుంబాన్ని బలోపేతం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రగామిగా తీర్చిదిద్దాలన్న దృఢ సంకల్పంతోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ ప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కుల, మత బేదం లేకుండా అన్ని సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అధికార ప్రతినిధి జనగాం రమేష్, నాయకులు కందకట్ల నరహరి, మహిళా నాయకురాలు సంధ్యారెడ్డి, ఆయా మండల గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన మామునూరు ఏసిపి

*పర్వతగిరి, మే 25, (ప్రభాతవార్త*

పర్వతగిరి పోలీస్‌స్టేషన్‌ను మామునూరు ఏసిపి సందర్శి ంచారు. ఆదివారం ఉదయం మామునూరు ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటిసారిగా మామునూరు ఏసిపి ఎన్.వెంకటేష్ పర్వతగిరి పోలీస్ స్టేషన్ను సందర్శించారు. పోలీస్ స్టేషన్ సిబ్బందితో మాట్లాడి వారు ఏమేం డ్యూటీ చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. స్టేషన్లో ప్రతి ఒక్కరు వారికి కేటాయించిన డ్యూటీలను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని చెప్పారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సిబ్బంది అందరితో కలిసి మొక్కను నాటారు. ఇందులో సీఐ పర్వతగిరి బి.రాజగోపాల్, పర్వతగిరి ఎస్సై బి ప్రవీణ్, బి.స్వామి మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# ఇన్‌చార్జ్‌ల పాలనలో ఇస్లావత్ తండా

### -తండా వైపు కన్నెత్తి చూడని కార్యదర్శి,ప్రత్యేక అధికారి

### -వెలగని వీధి లైట్లు

### -సమస్యలతో సతమతమవుతున్న తండా వాసులు

### -పట్టించుకోని అధికారులు,పాలకులు

*పర్వతగిరి, మే 25, (ప్రభాతవార్త*

గ్రామాలే దేశానికి పట్టుగొమ్మలని..పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పాలకులు చెబుతుంటారు.కానీ పల్లెల్లో ఎక్కడి సమస్యలు అక్కడే ఉండి,కనీసం వాటిని పట్టించుకునే నాథుడే లేకపోతే ఇక గ్రామాభివృద్ధి ఎలా సాధ్యమవుతుంది.కనీసం వీధి లైట్లు సైతం వెలగని పరిస్థితి.పర్వతగిరి మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ కార్యా నిర్వహణ మొత్తం ఇన్‌చార్జ్‌ల పాలనలో కొనసాగుతోంది.రికార్డుల నిర్వహణ,గ్రామ పంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల వివరాలు,వాటికి సంబంధించిన జమ ఖర్చుల వివరాలు నమోదు అస్తవ్యస్తంగా తయారైంది.పంచాయతీ కార్యాలయంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ కూడా




లేకుండా ఉంది.అలాగే వీధి లైట్లు సైతం వెలగక తండాలో అంధకారం నెలకొంది.అయితే పంచాయతీ పాలన సక్రమంగా అమలు చేయాలంటే నిధులు లేవని,దీంతో ఎక్కడి పనులు అక్కడే ఉండి పోతున్నాయి.

చుట్టపు చూపుగా ప్రత్యేక అధికారి..

గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌ల పాలన ముగియగానే పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామానికో ప్రత్యేక అధికారిని నియమించారు.అయితే ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీకి నియమించిన ప్రత్యేక అధికారి చుట్టపు చూపుగా వస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.జనవరి 26,రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భాల్లో తప్ప ఒక్క రోజు కూడా తండాకు వచ్చిన దాఖలాలు లేవని స్థానికులు చెబుతున్నారు.పంచాయతీ కార్యదర్శి ఎవరో కూడా కొందరికి తెలియని పరిస్థితి నెలకొంది.అత్యవసర పనులు,బిల్లులు,రికార్డులు ఏమైనా ఉంటే పంచాయతీ సిబ్బంది మండల కేంద్రానికి తీసుకుని వెళ్లే క్లియర్ చేస్తున్నారు.దీంతో ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక పట్టించుకోనే పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ సమస్యలతో సతమతమవుతుంది.అయితే గిరిజన తండా గ్రామ పంచాయతీలపై స్థానిక ప్రజా ప్రతినిధులు,ఎమ్మెల్యే సైతం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తండా వాసులు అంటున్నారు.పేరుకే పంచాయతీలు ఏర్పాటు చేసిన,వాటి నిర్వహణను గాలికి వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీకి రెగ్యులర్ కార్యదర్శిని నియమించాలని డిమాండ్ చేస్తున్నారు.అలాగే తండాలో నెలకొన్న సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.

# ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ల నియామకం!

*ఎడ్యుకేషన్ కేయూ, మే 25 (ప్రభాతవార్త :*

హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) నూతన ప్రోగ్రాం ఆఫీసర్లను నియమిస్తూ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య సుంకరి జ్యోతి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో కంప్యూటర్ విభాగానికి చెందిన డాక్టర్ శ్రీలత, సంస్కృత విభాగానికి చెందిన డాక్టర్ చందర్, కామర్స్ విభాగానికి చెందిన డాక్టర్.రమేష్ లకు ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆచార్య జ్యోతి మాట్లాడుతూ విద్యార్థులలో జాతీయ భావాన్ని, క్రమశిక్షణ,శ్రమ విలువను పెంపొందించడానికి ఎన్ఎస్ఎస్ ఎంతగానో దోహదపడుతుందని ఆమె అన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్లుగా నియమింపబడిన వారిని కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ ఫిరోజ్, డాక్టర్ శ్రీలత, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ కనకయ్య, డాక్టర్ రమేష్ కళాశాల బోధనేతర సిబ్బంది అభినందించారు.






# సూర్యకాంత్ ను పరామర్శించిన కుంజ సూర్య

*గంగారం మే 25(ప్రభాతవార్త*

గంగారం మండలం కోడిశలమిట్ట గ్రామంలో ఇటీవల కాలంలో తూనికి ఆకుల సేకరణకు వెళ్లి అడవిదున్న దాడిలో గాయపడిన సూర్యకాంత్ ను ఆదివారం స్థానిక మంత్రివర్యులు సీతక్క తనయుడు పరామర్శించి వారికి



ఆర్థిక సహాయం అందజేశారు అనంతరం ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఈసాల సారయ్యపద్మ దంపతుల పుత్రుడు వంశి యశస్విని పెళ్లికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమంలో గంగారం మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు ముడిగ విజయ్ కుమార్ గంగారం మండల మాజీ జెడ్పిటిసి ఈసం రమ సురేష్ గంగారం మాజీ ఎంపిటిసి పూనెం భద్రక్క ప్రభాకర్ యూత్ కాంగ్రెస్ నాయకులు పులసం సురేష్ జజ్జెరి సాంబయ్య, వజ్జ సారయ్య ఈక రవికుమార్ అక్క పెళ్లి సాంబయ్య జనగం కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు...

# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

*కేసముద్రం, మే 25, (ప్రభాతవార్త*

కేసముద్రం లోని ఎస్ వి వి హైస్కూల్ ఆవరణలో 20002001 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. హైస్కూల్ హెచ్ ఎం ఎడ్ల అశోక్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులందరినీ ఇలా చూస్తుండటం ఆనందంగా ఉందని విద్యార్థులంతా ఉన్నత స్థాయికి ఎదిగి ఇలా గురువులను సత్కరించడం సంతోషకర విషయమని అన్నారు. ప్రతి విద్యార్థి కూడా మంచి మార్గం వైపు పయనించాలని, పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని చెప్పారు. మీరు మీ పిల్లలని మీ లాగే ఉన్నత శిఖరాలకు ఎదిగేలా ప్రోత్సాహం అందించడంతో పాటు తల్లిదండ్రులను గౌరవిస్తూ వారిని మరువరాదని అన్నారు. నేను అనే భావన పక్కన పెట్టి మనం, మన దేశం అనే భావన పెంపొందించు



కోవాలని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా కలిసి ఆయనను ఘనంగా సత్కరించారు. అందరూ కలిసి ఆట పాటతో ఎంజాయ్ చేశారు. ఈ వేడుకలో పాల్వాయి నవీన్ రెడ్డి , రావుల శ్రీకాంత్ , రవీందర్ , నర్సింగం వెంకటేశ్వర్లు , గంగాపురం రవి , వెలిశాల హారిక , మారగాని హరిత , ఎలుక కవిత , నెలకుర్తి శిరీష తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో సరికొత్త కాంతులీనుతున్న సరస్వతి అంతర్వాహిని

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*

అంతర్వాహిని సరస్వతి నది పుష్కరాలతో కాళేశ్వరం సరికొత్త కాంతులీనుతోంది. కనీవిని ఎరగని స్థాయిలో భక్త జనం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో పుణ్య స్నానాలు ఆచరిస్తోంది. శతాబ్దాలుగా సరస్వతి నదికి పుష్కరాలు జరుపుకునే ఆనవాయితీ కొనసాగుతున్నా అధికారికంగా ఇదే తొలిసారి కావడం విశేషం. ఉత్తరాదిన ఉన్న ప్రయాగరాజ్ వద్ద మాత్రమే పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రదాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది కాళేశ్వరంలో ప్రారంభించింది. దీంతో దేశంలో రెండో చోట సరస్వతి నది పుష్కరాలు నిర్వహించుకునే సాంప్రదాయానికి శ్రీకారం చుట్టినట్టయింది.

**జనం... జనం...:** కాళేశ్వరం సరస్వతి పుష్కరాల్లో పవిత్ర పుష్కర స్నానాలు కోసం దేశం నలుమూలల భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు. పుష్కరాల గురించి విస్తృతంగా ప్రచారం జరగడంతో రోజు రోజుకు భక్తుల సంఖ్య రెట్టింపు అవుతోంది. దీంతో కాళేశ్వరం త్రివేణి సంగమ తీరం అంతా భక్తులతో కిక్కిరిసిపోతోంది. ప్రతి రోజు వేకువ జాము నుండి మొదలు రాత్రి వరకూ కూడా నదీ తీరం జనమయం అవుతోంది. ఓ వైపున కుటుంబ సభ్యులతో కలిసి పుణ్య స్నానాలు, మరో వైపున త్రివేణి సంగమానికి చీరె సారె సమర్పించడం, నీటి పక్కన సైకత లింగాలకు పూజలు, వేద పండితుల మంత్రోచ్చారణలతో సరస్వతి సంగమం అంతా ఆధ్యాత్మికతతో



నిండిపోయింది. త్రివేణి సంగమ తీరంలో భక్తులు పూర్వీకులను స్మరించుకుంటూ పితృ తర్పణాలు కోసం చాలా మంది మొగ్గు చూపుతున్నారు. సాధారణంగా తమ కుంటుంబ సభ్యులు చనిపోయిన రోజున అమశ్రాద్ధం నిర్వహించే తంతు కొనసాగిస్తారు. కానీ పుష్కర నది తీరంలో తీర్థవిధి నిర్వహించేందుకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం భారతీయ సాంప్రదాయం. ఏటా తమ కుటుంబ సభ్యులకు తిథి కార్యక్రమం చేసినప్పుడు మూడు తరాలను మాత్రమే స్మరించుకునే ఆనవాయితీ కొనసాగుతుంది. కానీ పుష్కర నదీ తీరంలో అయితే తమ గోత్రీకులతో పాటు, చనిపోయిన బంధువులు, స్నేహితులను కూడా స్మరిస్తూ వారి పేరుతో పిండ ప్రధానం చేయడం శ్రేయస్కరంగా ఉంటుంది. ఇలాంటి ప్రతి అంశానికి ప్రాధాన్యత ఇచ్చే సంస్కృతి, సంప్రదాయాలను పాటించేందుకు త్రివేణి సంగమానికి భక్తులు పెద్ద సంఖ్యలో పోటెత్తుతున్నారు. సోమవారం నాటితో సరస్వతి పుష్కరాల 12 రోజుల కార్యక్రమం ముగియనున్నందున కాళేశ్వరానికి భక్తుల సంఖ్య మరింత తీవ్రంగా పెరిగిపోతోంది.

**త్రివేణి హారతి...:** ఇకపోతే సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరంలో అత్యంత హైలెట్ గా నిలుస్తోంది త్రివేణి సంగమంలో నిర్వహించే సరస్వతి నవరత్న మాలా హారతి. నది హారతి నిర్వహించేందుకు కాశీ నుండి ప్రత్యేకంగా పండితులను రప్పించారు. కాశీ పూజారులు పుష్కరాలు ప్రారంభం రోజు రోజు రాత్రి నుండి త్రివేణి సంగమ తీరాన నిర్వహిస్తున్న హారతి తంతు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే కాశీ గంగలో నీటి ప్రవాహంపై బోట్లలో కూర్చుని తిలకించాల్సి న పరిస్థితి ఉంటుంది. కానీ కాళేశ్వరంలో నది తీరం 3 నుండి 4 కిలో మీటర్ల మేర విస్తరించి ఉండటంతో నీటి ప్రవాహం మినహాయిస్తే మిగిలిన ప్రాంతమంతా కూడా ఇసుక మాత్రమే ఉంటుంది. దీంతో భక్తులు అదనంగా డబ్బులు చెల్లించాల్సి న అవసరం లేకుండానే త్రివేణి సంగమంలో ఉంటూ హారతిని వీక్షి ంచే అవకాశం ఉంది. ప్రముఖులతో పాటు సాధారణ భక్తులు కూడా హారతిని వీక్షి ంచేందుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అవసరమైన ఏర్పాట్లు చేశారు. రోజూ రాత్రి గంటకు పైగా నిర్వహించే హారతిని వీక్షి ంచేందుకే పెద్ద ఎత్తున భక్తులు కాళేశ్వరంలో ఉండిపోతున్నారు. హారతి అనంతరం స్వస్థలాలకు తిరుగు ప్రయాణం అవుతున్నారంటే హారతి ఎంతమేర ఆదరణ లభిస్తుందో అర్థం చేసుకోవచ్చు.

# అడవిని తలపిస్తున్న మానుకోట మున్సిపాలిటి వీదులు

**-పలు వార్డుల డ్రైనేజిల్లో పెరిగిన పిచ్చిమొక్కలు**

**-పలుమార్లు విన్నవించినా పట్టించుకొని మున్సిపల్ అధికారులు**

**-దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:*

మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులు, కాలనీల్లో డ్రైనేజీల పరిస్థితి అత్యంత దయానీయంగా తయారైంది. డ్రైనేజీ కాలువకు ఇరువైపుల పిచ్చిమొక్కలు పెరిగి మురుగు నీరు జామ్ అవుతుంది. దీంతో కాలువ నుండి వచ్చే దుర్వాసనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షాకాల సీజన్ రాబోతున్న తరుణంలో డ్రైనేజీలో నీరు నిల్వ ఉండడం వలన దోమలకు నిలయంగా మారుతుందని తద్వారా అనేక రోగాల బారిన



పడే ప్రమాధం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. డ్రైనేజీలో నిరు నిల్వఉండడంతో పందులు స్వైరవిహారం చేస్తూ ప్రజల ఆరోగ్యానికి ముప్పు కలిగించే విధంగా తయారవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటికి మేము అన్ని రకాల పన్నులు సకాలంలో చెల్లిస్తున్నామని మా వీది సమస్యలను పరిష్కరించకుండా సంబందిత అధికారులు నిర్లక్ష్యం వ్యక్తం చేస్తున్నారు. మానుకోట ప్రధాన వీదుల్లోనే ఇలా ఉంటే శివారు కాలనీల పరిస్థితి చెప్పనక్కర్లేదు. పట్టణంలోని స్థానిక ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన కాలేరు సత్యనారాయణ ఆసుపత్రికి ఎదురుగా ఉన్న పబ్లిక్ బోరింగ్ చుట్టూ గడ్డిమొలచి పిచ్చిచెట్లతో కూరకపోయి నీరు పట్టుకోవడానికి వీలులేకుండా తయారైందని ఎవరు పట్టించుకున్న నాదుడే లేరని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. చుట్టుప్రక్కల ప్రజలు, పక్కనే ఉన్న ఆసుపత్రులకు వచ్చే ప్రజలు బోరింగ్ నీటిని త్రాగుదామంటే అక్కడ ఉన్న చెత్తచెదారంతో తమకు ఎక్కడ రోగాలు వస్తాయోనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎల్.ఐ.సి కార్యాలయం వెనుకభాగంలో ఉన్న బజార్‌లో గత కొన్ని రోజులుగా మురికి కాలువలో ఉన్న డ్రైనేజిని తీయకపోవడంతో కాలువకు ఇరువైపుల చెట్లు పెరిగి తీవ్ర దుర్వాసన రావడంతో చుట్టుప్రక్కల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంటున్నారు. ఇప్పటికైనా సంబందిత మున్సిపల్ అధికారులు చోవర తీసుకొని రోడ్లపై ఉన్న చెత్తతోపాటు, డ్రైనేజీ కాలువలో ఉన్న చెత్త, ఇరువైపుల ఉన్న పిచ్చిమొక్కలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

**-మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ వివరణ:**

ఇట్టీ విషయం నా దృష్టికి రాలేదని త్వరలోనే పట్టణంలోని పలు వార్డుల్లో ఉన్న డ్రైనేజి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు.

# సజావుగా గ్రామ పాలనా అధికారుల రాత పరీక్ష

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, మే 25 ప్రభాతవార్త :*

గ్రామ పాలనా అధికారుల రాత పరీక్ష -2025 ఆదివారం సజావుగా జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. జిల్లాలోని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రంలో 97 అభ్యర్థులకు గాను 11మంది అభ్యర్థులు గైర్హాజరు కాగా, 86మంది అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు.



ఈసందర్భంగా పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లపై కలెక్టర్ రిజ్వాన్‌బాషా ఆరా తీశారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలు ఈ గ్రామ పాలనా అధికారుల రాత పరీక్షను రాశారు.

# సరస్వతి పుష్కర స్నానం ఆచరించిన రాష్ట్ర గవర్నర్ దంపతులు

*కాళేశ్వరం, మే 25, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో ఆదివారం సరస్వతి ఘాట్ లో పుష్కర స్నానమాచరించి శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ దర్శనం, ప్రత్యేక పూజలు త్రివేణి సంగమంలో ఆదివారం పుష్కర స్నానాన్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దంపతులు సరస్వతి ఘాట్ లో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం సరస్వతి ఏక శిలా విగ్రహాన్ని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుండి ఉదయం 11.02 గంటలకు హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకున్న గవర్నర్ దంపతులకు రాష్ట్ర ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే పుష్ప గుచ్ఛం అందించి ఘన స్వాగతం పలికారు. పుష్కర స్నానానంతరం గవర్నర్ దంపతులు శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణానికి చేరుకున్న గవర్నర్ దంపతులకు దేవాదాయ శాఖ డైరెక్టర్ వెంకట్ రావు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు పరివట్టం, పూర్ణ కుంభం, మంగళ వాయిద్యాలతో స్వాగతం తెలిపారు. గవర్నర్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పూజారులు గవర్నర్ దంపతులకు ఆశీర్వచనం అందించి, శ్వేత వస్త్రం, లడ్డు ప్రసాదం, చక్కెర పొంగలి మరియు అమ్మవారి జ్ఞాపికను బహుకరించారు. ఈ సందర్భంగా. రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుప్రతి రోజు సాయంత్రం నిర్వహిస్తున్న సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుష్కర ఏర్పాట్లను గవర్నర్ పరిశీలించి అధికారులను అభినందించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చేసిన ఏర్పాట్లు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ గత 11 రోజుల నుండి పుష్కరాలు వైభవంగా జరుగుతున్నాయని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రజలు పుష్కర స్నానాలు ఆచరించాలని ఈ సందర్భంగా గవర్నర్ సూచించారు.

## అట్టహాసంగా నవరత్న మాల హారతి..

**హాజరై వీక్షించిన పుష్కర భక్తజనం హారతి**

**వీక్షణలో మంత్రముగ్ధులైన భక్తవాహులు**

*కాటారం, మే 25, ప్రభాతవార్త*

అట్టహాసంగా 11వ రోజు సరస్వతి నవరత్న మాలా హారతి వేడుకలు పెద్ద ఎత్తున హాజరై భక్తులు వీక్షి ంచారు. సరస్వతి పుష్కరాల్లో భాగంగా సరస్వతి ఘాట్ వద్ద 11వ రోజు నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి మహోత్సవం అట్టహాసంగా జరిగింది. ప్రకాశవంతమైన దీపాల వెలుగులో త్రివేణి సంగమం దేవమందిరంలా మెరిసింది. కాశీ పూజారులు వేదఘోషల మధ్య హారతిని నిర్వహించారు. ఈ మహామంగళ హారతిని వీక్షి ంచేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రముగ్ధులయ్యారు. సరస్వతి నవరత్న మాల హారతిలో పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామాణాభి వృద్ధి శాఖ మంత్రి శ్రీమతి దనసరి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఈ పుణ్య ఘడియలు అందరికీ శ్రేయస్సును, శుభాన్ని కలిగించాలని, సరస్వతి అమ్మవారి కృపతో మన తెలంగాణ అభివృద్ధి బాటలో పయనించాలని అమ్మవారిని ప్రత్యేకంగా పూజించినట్లు తెలిపారు. కార్యక్రమాన్ని ఆసాంతం దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్య నారాయణ రావు, సీఎంఓ కార్యదర్శి శ్రీనివాస రాజు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

